వరి పంట పరిశీలన

చెన్నూరు, మార్చి 15: మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో శుక్రవారం వరి పంటను ఏఈవో సాగర్ పరిశీలించారు. ప్రస్తుతం వరి పంటలో వస్తున్న చీడపీడల నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించారు. వేసవిలో లోతు దుక్కులు, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అన్నదాతలకు వివరించారు. కార్యక్రమంలో నాయకుడు రవి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ | 6:27 శనివారం

సహర్ | 5:01 ఆదివారం

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

జైపూర్, మార్చి 15: మండల కేంద్రంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి శుక్రవారం ఈజీఎస్ నిధులు రూ. 3 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు పనులకు భూమి పూజ చేశారు. అలాగే ఎస్సీ కాలనీలో బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేకంగా కృషి చేస్తుందని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్ల సత్యనారాయణరెడ్డి, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఫయాజ్, జక్కుల వెంకటేశం, జైనోద్దీన్, మంతెన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ పట్టణంలోని 7వ వార్డు గద్దరాగడి సాయి కుటీర్ వద్ద రూ. 18..8 లక్షల స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్, 3వ వార్డు బి జోన్ పోచమ్మ బస్తీలో రూ. 1 లక్ష జనరల్ ఫండ్‌తో మంజూరైన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కొక్కుల స్రవంతి, సత్యనారాయణ, 7వ వార్డు పొలం సత్యం, మున్సిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ విద్యాసాగర్, పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, మహంకాలి శ్రీనివాస్, ఆకుల రాజన్న, అక్కల లచ్చయ్య, సుధాకర్, రామకృష్ణ, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: మండలంలోని నార్వాయిపేటలో రూ. 5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్, రూ. 3 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎంపీటీసీ దాగం రమేశ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అవసరమైన చోట అంతర్గత రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్, యూత్ ప్రెసిడెంట్ లావుడ్య రమేష్, నాయకులు కేలోత్ బిక్య, నానయ్య, సీతానాయక్, జగ్యల్‌నాయక్, జయరామ్, పంచాయతి కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిపై వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

ఏసీసీ, మార్చి 15: మంచిర్యాల-అంతర్గాం మధ్య గోదావరిపై వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందన్నారు. వంద రోజుల్లో పథకాలను అమలు చేస్తామని చెప్పినా కేవలం కొన్ని మాత్రమే అమలు చేస్తూ ప్రజలకు తప్పు దోవ పట్టిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అందరికి అమలు చేయాలన్నారు. ఇప్పటి వరకు చేయూత పింఛన్లు రూ. 4వేలు, మహిళలకు రూ. 2,500 విషయంపై ప్రభుత్వం మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉందని చెప్పారు. స్థాక ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు కూడా వంద రోజుల్లో చేసిందేమీ లేదన్నారు. కేవలం బీఆర్‌ఎస్ కౌన్సిలర్లను కొనుగోలు చేసి క్యాంపు రాజకీయాలు చేశారే తప్ప ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు ప్రారంభించలేదని చెప్పారు. మంచిర్యాల- అంతర్గాం మధ్య గోదావరిపై గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మిస్తామని ఐదుసంవత్సరాలు కాలయాపన చేసిందన్నారు. ఎన్నికల సమయంలో కాంట్రాక్టర్‌పనులు మొదలు పెట్టాక కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కమీషన్‌ల కోసం ఆ కాంట్రాక్టును రద్దు చేసి బ్రిడ్జి నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నదని తెలిపారు. కేవలం కమీషన్‌లకు కక్కుర్తి పడి అభివృద్ధి పనులను చేపట్టడం లేదన్నారు. గోదావరిపై వంతెన నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమని తెలిపారు. ఈ నెల 18న జగిత్యాలలో జరిగే ప్రధాని మోదీ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పా ల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు భయం వీడాలి



పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న జీఎం మనోహర్

మందమర్రిటౌన్, మార్చి 15: పదో తరగతి విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలు రాయాలని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సింగరేణి పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మిక, కార్మికేతర పిల్లల విద్యాభివృద్ధి కోసం సింగరేణి యాజమాన్యం పాఠశాలలో మంచి సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వెనక ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు. పరీక్షలంటే విద్యార్థులు భయపడవద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సోషల్ వెల్ఫేర్ డీడీపై చర్యలకు ఈసీ ఆదేశం

ఏసీసీ, మార్చి 15 : మంచిర్యాల సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్ రవీందర్‌రెడ్డిపై వచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొండగొర్ల చంద్రశేఖర్ అనే వ్యక్తి ఎలక్షన్ కమీషన్‌కు చేసిన ఫిర్యాదులో డీడీ రవీందర్‌రెడ్డి జిల్లా స్థాయి అధికారిగా మంచిర్యాల జిల్లా నివాసి అయినప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా ట్రాన్స్‌ఫర్ కాకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బదిలీని తప్పించుకునేం దుకు తనకున్న పరిచయాలను ఉపయోగించుకున్నాడన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరగాలంటే రవీందర్‌రెడ్డిని జిల్లా నుంచి బదిలీ చేయాలని ఫిర్యాదు చేశాడు. దీంతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి గురువారం జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

- ఉన్నతాధికారుల వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

జన్నారం, మార్చి 15: ఉన్నతాధికారుల వేధింపులు తాళలేక ఉద్యోగి గురువారం రాత్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. జన్నారంకు చెందిన తోకల రాజేశ్ నిర్మల్ జిల్లా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు పైన జేటీవో (జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా) విధులు నిర్వహిస్తు న్నాడు. రాకేష్ తండ్రి రెండు నెలల క్రితం గుండెపోటుతో మృతిచెందగా ఆ సమయంలో అత్యధిక రోజులు లీవు తీసుకున్నాడని, పై అధికారులు వేధింపులకు గురి చేయడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గమనించిన తల్లి సరస్వతి, తమ్ముడు కరీంనగర్‌కు తరలించారు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

లక్షెట్టిపేటరూరల్, మార్చి 15: ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో సామాజిక్ జాగృతి ట్రస్టు ఫౌండర్ సరిత ఓజా ఆధ్వర్యంలో సుమారు వంద మంది విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థ కరోనా విపత్తు కాలంలో బాధితులకు మందులు, దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేసిందన్నారు. అనంతరం ట్రస్టు ఫౌండర్ సరిత ఓజాను, సెక్రటరీ దీపాజైన్‌లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అక్రమాలకు చెక్



- సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం
- బయోమెట్రిక్ విధానంతో సిబ్బంది కట్టడి
- అసలు లబ్ధిదారులకే సరుకులు అందేలా చర్యలు
- పక్కా భవనాలు లేక పిల్లల అవస్థలు

మంచిర్యాల, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. తొలుత అంగన్ వా డీల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమవుతోంది. అక్కడక్కడ కొన్ని కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, సిబ్బంది చేతివాటంతో పిల్లలు, మహిళలకు అందాల్సిన గుడ్లు, పాలు, పప్పు, తదితర సామాగ్రి బహి రంగ మార్కెట్‌లో దర్శనమిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. పలు ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నామమాత్రంగా నడుస్తున్నా యన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రాల కు వచ్చిన సరుకులు, విద్యార్థులు హాజరు, అంగన్‌వాడీని పూర్తిగా సీసీ కెమెరాలతో పరిశీలించేలా కొత్త విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కేంద్రాలకు వచ్చే లబ్ధి దారుల నమోదు తె లు సు కో వ డా ని కి బయోమెట్రిక్ హాజరుకు అడుగులు వేస్తోంది. త్వరలోనే సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేయనున్నారు.

జిల్లాలో 969 కేంద్రాలు..

జిల్లాలో 969 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేటలో ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సింహ భాగం అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. వీటికి నెలవారీ అద్దెలు చెల్లించాల్సి ఉంది. గత సంవత్సర కాలంగా నెలలుగా నెలవారీ కిరాయిలే ప్రభుత్వాలు విడుదల చేయడం లేదు. కాంగ్రెస్ హయాంలోనూ మూడు నెలల అద్దె విడుదల కావలసి ఉందని టీచర్లు చెబు తున్నారు. ఒక్కో కేంద్రానికి నెలవారీ కిరాయ సగటున రూ. 3,000 వరకు ఉంది. ఈ క్రమంలో సంవత్సరానికి దాదాపు రూ. 36 వేల వరకు యజమా నులకు చెల్లించాల్సి ఉంది. అద్దె చెల్లించని కారణంగా గదులకు తాళం వేసేందుకు యజమానులు సిద్ధపడుతున్నారు. ఈ క్రమంలో బయోమె ట్రిక్ విధానం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే యజమానులు అంగీకరి స్తారా...? అనే సందేహాలు నెలకొన్నాయి. పైగా ప్రభుత్వం నిర్ణయించిన విధంగా బయోమెట్రిక్, సీసీ కెమెరాల ఏర్పాటుకు మరింత విద్యుత్ వినియోగం అవసరం అవుతుంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలు ఎలా ఉంటాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కేంద్రాల బలోపేతానికి..

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముందుగా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానా న్ని అమలు చేయాలని భావిస్తోంది. కేంద్రాలకు పిల్లలు రాక పోయినా... వచ్చినట్లు హాజరు వేస్తూ అక్కడి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతు న్నట్లు ఆరోపణ లు ఉన్నాయి. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహా రం ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోజువారి ఆహారం కూడా వడ్డిం చడం లేదనే ప్రచారం ఉంది. అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంత మంది పిల్లలు వస్తు న్నారు..? వారికి ఏమి నేర్పుతున్నారు..? బాలింతలు, గర్భిణులు వస్తున్నారా..? వారికి మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా...? లేదా..? అనే విషయాలు తెలుసు కునేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. కాగా సీసీ కెమెరా ల ఏర్పాటుపై రెండు, మూడు రోజుల్లో మార్గ దర్శకాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

సమాచారం సేకరిస్తున్న ప్రభుత్వం..

జిల్లాలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలున్నాయి. అద్దె భవనాల్లో ఎన్ని ఉన్నాయి. ఎంత మంది టీచర్లు, సిబ్బంది ఉన్నారు... పిల్లలు, గర్భిణులు, బాలింతలు సంఖ్య ఎంత అనే పక్కా సమగ్ర స మాచారాన్ని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ అధికారులు జిల్లా అధికారుల నుంచి సేకరించారు. మొదటి విడతలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం తీసుకొస్తే ఎదురయ్యే ఇబ్బందులు, ఇంటర్‌నెట్ సమస్యలపై అధ్యయనం చేస్తున్నారు. విధులకు రాకపోయినా కింది సిబ్బందితో సెంటర్లను నడిపిస్తూ హాజరు వేసుకునే టీచర్లకు చెక్ పెట్టేందుకు బయోమెట్రిక్ హాజరును తీసుకురానున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనుండడంతో లబ్ధిదారుల హాజరుతో పాటు కేంద్రానికి వచ్చిన సరులకుపై నిఘా ఉంటుంది. లబ్ధిదారులకు పౌష్టికాహారం, చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య మరింత నాణ్యంగా అందే అవకాశమూ ఉంటుంది.



మిషన్ భగీరథ కోసం రోడ్డు ధ్వంసం

● చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు, మార్చి 15: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకం కోసం చెన్నూరులోని రోడ్లను ధ్వంసం చేశారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. చెన్నూరు మున్సిపాలిటీలోని వార్డుల్లో శుక్రవారం ఉదయం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లోని డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్‌భగీరథ పథకం ఫెయిల్ ప్రాజెక్టు అన్నారు. మిషన్ భగీరథ ప్రాజెక్టులో పాత పైపులను ఉపయోగించారని ఆరోపించారు. మున్సిపాలిటీల్లోని డ్రైనేజీ వ్యవస్థ బాగా లేదన్నారు. ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశిం చారు. అనంతరం లంబాడిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

భీమారం: మండల కేంద్రంలో జాతీయ రహదారి 63 నుంచి కేజీబీవీ మీదుగా రైతు వేది క వరకు రూ. 9.50 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి ప్రారంభించారు. దాంపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి భవనం లేదని, భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. హమాలీ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు పోడేటి రవి, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరులో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

కోటపల్లి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న గ్యారంటీలతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకట స్వామి అన్నారు. శుక్రవారం మండలం లోని అన్నారం గ్రామంలో సీసీ రహదా రుల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా గ్రామస్థులతో ఆయన సమావేశమయ్యారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా రానున్న కాలంలో సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. బస్సు కోసం ప్రజలు విజ్ఞప్తి చేయగా వెంటనే మంచిర్యాల డీఎంతో మాట్లాడి అన్నారంకు బస్సు నడిపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ మూల రాజిరెడ్డి, నాయకులు గంగుల సీతారాంరెడ్డి, శశిపాల్‌రెడ్డి, సమ్మిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, గణపతిరెడ్డి, రమేశ్, సందీప్ పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

వేమనపల్లి, మార్చి 15: గ్రామాల్లో వంద శాతం పన్నులను వసూలు చేయాలని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయలో ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి సమస్యలేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఉపాధిహామీ పనుల్లో ప్రతి గ్రామంలో వంద మంది కూలీలకు తగ్గకుండా కూలీ రేటు గిట్టుబాటయ్యేలా పనులను చేయించాలన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో బాపురావు, ఏపీవో సత్య ప్రసాద్, ఈసీ మధుకర్, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ఏసీసీ, మార్చి 15: మంచిర్యాల మహిళా తరంగిణి ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 90 ఏళ్లు నిండిన మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీలత, ఇందిరాదేవి, మంజుల, లీల, లలిత, పావని, నాగమణి, భాగ్యలక్ష్మి, చిదానందకుమారి, జ్యోత్స్న, సత్యప్రియ , శ్రీదేవిగౌడ్, భాగ్యలక్ష్మి సునీత, వీరమణి, శృతి, శ్రీలత, జ్యోతి, పద్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల సమావేశం

జైపూర్, మార్చి 15: ఎస్టీపీపీలోని గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం మావోయిస్టుల కదలికపై మహారాష్ట్ర-తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు, గడ్చిరోలి ఎస్‌పీ నీలోత్పాల్ అధ్యక్షతన ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టుల కదలికలపై సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని వారు సూచించారు. సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పరస్పరం సమాచారం చేరవేసుకోవాలని నిర్ణయించారు. రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు మద్యం , డబ్బు , ఇతర ఇల్లీగల్ వస్తువులు అక్రమంగా రవాణా జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకునే చర్యలపై చర్చించారు. సమావేశంలో మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, గడ్చిరోలి అడిషనల్ ఎస్పీ యతీష్ దేశ్‌ముఖ్, పోలీసు ఉన్నతాధికారులు వైభవ్ బ్యాంకర్, ఎన్. భుజంగరావు, ఆర్. ప్రభాకర్‌రావు, చంద్రకాంత్ గవర్న, దయానంద్, సందేశ్‌నాయక్, గంగారెడ్డి, కరుణాకర్, రాఘవేంద్రరావు, వెంకటేశ్వర్లు, ప్రకాష్, రవికుమార్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

- ఎంపీడీవో సత్యనారాయణ

జైపూర్, మార్చి 15: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జైపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికా హారం అందుతుందన్నారు. ఐదేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. క్యాక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ మద్దుల సరిత తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని ప్రభుత్వ డాక్టర్ డైసీ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని అంగడి బజార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గర్భిణులు, తల్లులకు పౌష్టికాహారం, ముర్రుపాల ప్రాముఖ్యతపై వివరించారు. ఆమె మాట్లాడుతూ స్త్రీలు గర్భం దాల్చినప్పుడు పోషకాహారం లోపిస్తే రక్తహీనత బారిన పడతారని తెలిపారు. రోజు పాలు, గుడ్లు, కూరగాయలు ఇతర పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో గంగాధర్,ఏఎన్ఎంలు అనిత, జ్యోతి, రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్‌హేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసిపేట: సోమగూడెం కొత్త కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ రాధిక పౌష్టికాహారంపై చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలోనూ పిల్లలందర్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వకులదేవి తదితరులు పాల్గొన్నారు.



కాసిపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న తల్లులు, బాలికలు

తాండూర్: మండలంలోని గంపలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్ర మంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూపరాణి పిల్లల చేత అక్షరాభ్యాసం చేయిం చారు. అలాగే గర్భిణులు, తల్లులకు పౌష్టికాహారం, ముర్రుపాల ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అమృత, పిల్లలు పాల్గొన్నారు.

కన్నెపల్లి: మండలంలోని గొల్లగట్టు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఇందిర గర్భిణులు, తల్లులకు పోషకాహారం, ముర్రుపాలు ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాజమణి, ఏఎన్ఎం పద్మ, ఆయా మల్లక తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన పనులు

అసంపూర్తిగా సమీకృత మార్కెట్

నిర్మాణానికి రూ. 7. 25 కోట్లు మంజూరు

రెండేళ్లుగా పట్టించుకోని అధికారులు

నస్పూర్, మార్చి 15: నస్పూర్ మున్సిపాలిటీ సుందరయ్య కాలనీ వారసంత సమీపంలో టీయూఎఫ్‌ఐడీసీ నిధు లు రూ. 7.25 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ (ఇంటిగ్రేటెడ్ మార్కెట్) నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం గ్రౌండ్, మొదటి అంతస్తు స్లాబ్‌ల నిర్మాణం చేసి పనులను ఆపివేసారు. 2022 ఫిబ్రవరి 19న సమీకృత మార్కెట్‌కు అప్పటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు శంకుస్థాపన చేశారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను మార్చిలో కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆరు నెలలు కాల పరిమితితో పనులు పూర్తి చేయాల్సి ఉంది. కాగా రెండేళ్ల పూర్తయినప్ప టికీ పనులు నేటికి పూర్తి కాలేదు. మార్కెట్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌తో మొదటి అంతస్తు నిర్మాణం, పైకి అంతస్తుకు సరకులను తరలించడానికి వినియోగదారులు స్టాల్స్‌కు వచ్చి వెళ్లడానికి ఇరువైపులా రెండు లిఫ్ట్‌లను ఏర్పాటు చేయనున్నారు. అన్ని వసతులతో కూడిన మార్కెట్ చేరువలోకి వస్తుందని ఆశిస్తున్నప్పటికీ సకాలంలో పనులు కాకపోవడంతో పట్టణ ప్రజానీకానికి నిరాశే ఎదురైవుతోంది.

- రెండు దశాబ్దాలుగా..

సుందరయ్యకాలనీ సమీపంలోని వారసంత నిర్వహణ దాదాపు రెండు దశాబ్దాలుగా చుట్టూ ప్రక్కల ప్రాంతాలకు ప్రజలకు కూరగాయలను, పండ్ల, బట్టలు, మసాలు తదితర వ్యాపారం జరుగుతోంది. నిర్వహణలో ఉన్న వార సంత స్థానంలో పట్టణ ప్రగతి నిధులు రూ. 7.25 కోట్లను విడుదల చేసి సమీకృత మార్కెట్ నిర్మాణం చేయాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటు చేసే మార్కెట్‌లో కూరగాయలు, మాంసం, చికెన్, చేపల అమ్మకాల దుకాణాలు ఏర్పాటుకు చేయాలని ప్రతిపాదించి వినియోగదారులకు కావాల్సిన కూరగాయాలు, మాంసం, చికెన్, పండ్లు, పూలు తదితర వాటిని ఒకే సముదాయంలో లభించే విధంగా సమీకృత మార్కెట్‌ను అందుబాటులోకి తెచ్చారు.కాంట్రాక్టర్‌కు బిల్లులు పెండింగ్‌లో ఉన్నందున పనుల్లో జాప్యం జరుగుతుందని తెలుస్తోంది.

- మున్సిపాలిటీకి ఆదాయం..

వార సంత వల్ల మున్సిపాలిటీకి ఏడాదికి రూ. 3.18 లక్షల ఆదాయం లభిస్తోంది. వార సంతపై ఆధారపడి దాదాపు 600 మంది చిరువ్యాపారులు జీవనం సాగిస్తున్నారు. వారానికి రెండు రోజులు నిర్వహించే సంత కావడం వలన ఉపాధి కోసం మిగిలిన రోజుల్లో ఇతర ప్రాంతాల్లో నిర్వహించే సంతలకు వెళ్లి వ్యాపారం చేస్తున్నారు. కొత్త మార్కెట్ నిర్మాణం పూర్తియితే చిరు వ్యాపారులకు మరింతగా చేయూతనిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రతి రోజు మార్కెట్ నిర్వహణ వలన హోల్‌సెల్ వ్యాపార కేంద్రాలు ఇక్కడ వెలిసే అవకాశం ఉంటుంది. వ్యాపార కేంద్రాల విస్తరణ కారణంగా అన్ని వర్గాల వారీకి ఉపాధి, ఆదాయం దొరకడంతో పాటు పట్టణ వాసులకు తాజా సరకులు అందుబాటులో ఉండనున్నాయి. పట్టణంలో జనాభ పెరగడం, పెరుగుతున్న జనాభకు అనుగుణంగా నిత్యావసర సరకులు అన్ని ఒకే చోట లభించే మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నుంచి నిధులను మంజూరు చేసింది. మార్కెట్ పనులు పూర్తి కాకపోవడంతో వ్యాపారులు ప్రైవేట్ స్థలంలో, రహదారుల వెంట అమ్మకాలు కొనసాగిస్తున్నారు. సమీకృత మార్కెట్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.



అసంపూర్తిగా మిగిలిన సమీకృత మార్కెట్ భవనం

న్యాయం కోసం కుటుంబీకుల పోరాటం

- పట్టించుకోని అధికారులు
- కనికరించాలని బాధితుల వినతి


భూమి కోల్పోయిన కుటుంబ సభ్యులు

కాసిపేట, మార్చి 15: దేవాపూర్ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యంపై భూనిర్వాసితుడు కోవ రాజు చేస్తున్న ఒంటరి పోరాటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఓరియంట్ యాజమాన్యం 40 ఏళ్లు గడిచినా నష్టపరిహారం ఇవ్వకపోవడమే కాకుండా ఉద్యోగం, ఉపాధి కల్పించలేదు. దీంతో ఆగ్రహించి భూనిర్వాసిత గిరిజన కుటుంబం గత ఏడాది కంపెనీ మైన్స్ ఏరియాలోని సొంత పట్టా భూమిలో గుడిసె నిర్మించుకుని స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఏడాది గడిచినా ఎవరు పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఓరియంట్ కంపెనీ ప్రారంభంలో దేవాపూర్ శివారులోని 84/136 సర్వే నంబరులో కోవ బొజ్జుకు చెందిన 2.20 ఎకరాల భూమిని ఓరియంట్ యాజమాన్యం తీసుకుంది.. అలాగే 84/137 సర్వే నంబరులో కోవ హన్మంతుకు చెందిన 3.20 ఎకరాలు, 84/1అ కోవ ఇంద్రుబాయికు చెందిన ఐదు ఎకరాల భూమిలో నుంచి ఎకరం భూమిని అక్రమంగా లాక్కున్నారు. వీటికి నష్టపరిహారం చెల్లించలేదు. భూమి కోల్పోయిన వారికి యాజమాన్యం ఉద్యోగాలు కల్పించలేదు. గతంలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాము 40 ఏళ్లుగా ఎదురు చూసినా నష్టపరిహారం ఉద్యోగం కల్పించలేదని వాపోయాడు. సాగుభూమి మొత్తం కంపెనీలో పోవడంతో వ్యవసాయకూలీగా మారాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా బాధిత నిర్వాసితుడు కోవ రాజు తల్లి ఇంద్రుబాయి, కుటుంబీకులతో కలిసి వారి పట్టా భూమిలో గుడిసె వేసుకుని జీవిస్తున్నారు. తాగునీటి కోసం 2 కిలోమీటర్లు నడిచి వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

దండేపల్లి మార్చి 15: మండల కేంద్రంలోని ప్రభుత్వజిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలోని శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

దండేపల్లి, మార్చి 15: మండలంలోని తాళ్ళపేటలో ముస్లింలకు గురువా రం రాత్రి తాళ్ళపేటకు చెందిన గుమ్మడి రాజలింగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ గుమ్మడి కిరణ్ ఇఫ్తార్ విందు ఏర్పాట్లు చేశారు.

విద్యార్థుల మానవహారం



నస్పూర్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నస్పూర్, మార్చి 15: నస్పూర్ పట్టణం తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఓటరు అవగాహన కోసం స్వేప్ కార్యక్రమంలో భాగంగా 'ఓటు ఫర్ సూర్' అక్షర రూపంలో మానవహారం నిర్వహించారు. స్వేచ్ఛాయుత ఓటింగ్‌పై విద్యార్థులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న తెలిపారు.

కాసిపేట: ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఓటు హక్కుపై ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరస్వామి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవచ్చని తెలిపారు. అనంతరం ఓటు విలువను తెలియజేస్తూ విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, గోపాలకృష్ణ, జ్యోతి, మాధవీలత, అర్చన, సంగీత తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యుల సంఘం డైరీ ఆవిష్కరించిన మంత్రి



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, మార్చి 15 : తెలంగాణ పశువైద్యుల సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సర డైరీని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిని సంఘనాయకులు ఘనంగా సన్మానించారు. మాచర్ల గార్డెన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఆనాటి ప్రభుత్వ అనాలోచిత చర్యల మూలంగా క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం చేసే పశు వైద్యు లు మనోవేదనకు గురై ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ విచారణను త్వరగా ముగించి పాడి, జీవాలపై ఆధారపడిన రైతులకు సేవలను విస్తరించి, తెలంగాణ రాష్ట్రా న్ని పాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, శ్రీధర్, విజయభార్గవ్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, లింగారెడ్డి, తెలంగాణ పశు వైద్యశాస్త్ర చికిత్సకుల సంఘం అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యతోనే ఆర్థిక, సామాజికాభివృద్ధి

మహిళా డిగ్రీ కళాశాలలో స్త్రీచైతన్య సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ కొర్వి వినయకళ

గణేష్‌నగర్, మార్చి 15: సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా నిలదొక్కుకునేందుకు స్త్రీలకు ఏకైకసాధనం విద్య ఒక్కటేనని గురుకుల కళాశాలల పూర్వ ప్రత్యేక అధికారి, ఆంగ్ల అధ్యాపకులు డా. కొర్వి వినయకళ ఉద్బోధించారు. కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన చైతన్య సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న వినయకళ 'చదువు, సాహిత్యం, స్త్రీచైతన్యం' అనే అంశంపై ప్రసంగించారు. లింగవివక్షను కుటుంబపేదరికాన్ని ఎదురించి విజేతగా నిలబడగల శక్తి విద్య ద్వారా మాత్రమే సాధ్యమని పలు ఉదాహరణలతో విశ్లేషించి చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తూములూరి శ్రీలక్ష్మి మాట్లాడుతూ తాము విద్యార్థులుగా ఉన్నపుడు మహిళలకు ఇన్ని అవకాశాలు లేవని, ఇప్పటి ఆధునికతను విద్యార్థులు ఉపయోగించుకుని జీవితంలో ఉన్నత స్థానంలో నిలువాలని సూచించారు. కార్యక్రమ సమన్వయకర్త తెలుగుశాఖ అధ్యక్షులు డా. మట్టా సంపత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను, తమ మధ్యనే ఉన్న కొందరు విద్యార్థుల జీవనగాథల ను వివరించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు నారోజు వెంకటరమణ, డా. మల్లోజల లక్ష్మణరావు, గాదెగాని పరిమళ, శ్రీరాముల తిరుపతి, షాలిని, జ్యోతి, అపర్ణ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

గణేశ్‌నగర్, మార్చి 15: ఎస్సారార్ ప్రభుత్వ కళాశాలలో జరిగిన కళాశాల విద్య జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, టీజీసీజీ టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా కె. సురేందర్‌రెడ్డి కళాశాల విద్యా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కళాశసమావేశంలో తెలంగాణ కళాశాల విద్య ప్రిన్సిపాల్ సంఘం ప్రధాన కార్యదర్శి డా జి. రాజారెడ్డి, డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షుడు వి కామ రాజు, నాన్ టీచింగ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ నాగరాజు, ప్రిన్సిపాళ్లు వై సత్యనారాయణ, కె లక్ష్మీనరసయ్య, డా సంతోష్, డా మల్లేశం, అధ్యాపకులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, మార్చి 15: చదువురావటం లేదని మనస్థాపంతో మనస్తాపంతో చెప్యాల అశ్విత్‌కుమార్ (23) శుక్రవారం ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఒకటో టౌన్ పోలీసులు వివరాల ప్రకారం.... హనుమాన్‌నగర్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ (సిరిసిల్ల జిల్లా) ఎల్లయ్యగౌడ్ భార్య, కూతురు, కొడుకు అశ్విత్‌కుమార్‌లతో హను మాన్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. అశ్విత్ కు మార్ చదువులో వెనుకబడ్డాడు. ఇంటర్మీడియట్ లో ఫెయిల్ కాగా ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసి పాసయ్యాడు. పైచదువులు చదవలేకపోతున్నాన ని తరచుగా బాధపడేవాడు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అశ్విత్ కుమార్ తల్లి, సోదరి సామాను కొనుగోలుకు బ యటకు వెళ్లారు. తండ్రి ఎల్లయ్యగౌడ్ మరో గదిలో విశ్రాం తి తీసుకుంటున్నాడు. సామగ్రితో వచ్చిన తల్లి అశ్విత్‌కుమార్‌కు ఫోన్ చేయగా ఎంతకూ ఎత్తలే దు. భర్తకు ఫోన్ చేసి సామగ్రి తీసుకుని ఇంట్లోకి వెళ్లారు. అశ్విత్ గది తలుపులు మూసి ఉండటం తో బలవంతంగా తెరిచేసరికి అశ్విత్‌కుమార్ ఉరికి వేళాడుతూ కనిపించాడు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

- వివరాలు వెల్లడించిన మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్



మాట్లాడుతున్న మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్

ఏసీసీ, మార్చి 15: గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను ప్రవేశ పెట్టి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రసూల్‌పల్లి బస్టాప్ వద్ద శుక్రవారం ఉదయం ఎస్‌ఐ సుధాకర్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులు తారసపడ్డారని చెప్పారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిర్డికి చెందిన కొట్రంగి దత్తు, మందమర్రి మండలం వెంకటాపూర్‌కు చెందిన రామటెంకి ఉదయ్‌కుమార్, జైపూర్ మండలంలోని నర్సింగాపూర్‌కు చెందిన లక్కాకుల శివసాయి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా ఎస్సై తన సిబ్బందితో వెంబడించి పట్టుకున్నాడని చెప్పారు. నిందితులను సోదా చేయగా వారి వద్ద 1,535 గ్రాముల గంజాయి లభించిందన్నారు. గంజాయి విలువ రూ. 38,375 ఉంటుందన్నారు. నిందితుల వద్ద 3 మొబైల్ ఫోన్‌లు, రూ. 2250 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయిని తెచ్చి ప్యాకెట్లుగా చేసి జైపూర్ , పరిసర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయించేవారిపై, సేవించే వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని, యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ మోహన్ , సిబ్బంది పాల్గొన్నారు.

భగత్‌సింగ్ వర్ధంతి పోస్టర్ల విడుదల

బెల్లంపల్లి, మార్చి 15 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నుంచి 31 వరకు నిర్వహించే భగత్‌సింగ్ వర్ధంతి సభల పోస్టర్లను శుక్రవారం పీడీ ఎస్ యూపీవైఎల్ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు చరణ్, మనోహర్, సునీత, అనిత, సాయి మధుశ్రీ, జమున, రమేశ్, విగ్నేష్, బాబ్జీ పాల్గొన్నారు.

లక్సెట్టిపేటరూరల్: లక్సెట్టిపేట మండలంలో శుక్రవారం భగత్‌సింగ్ వర్ధంతి సభల పోస్టర్లను పీడీఎస్ యూపీవైఎల్ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు కార్తీక్ , వంశీ, రాహుల్, జీవన్, శేఖర్, శ్రీను పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా శ్రీకాంత్

మందమర్రిటౌన్, మార్చి 15: మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మందమర్రికి చెందిన రేవెల్లి శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీకాంత్‌కు శుక్రవారం నియామక పత్రాన్ని జిల్లా అధ్య క్షుడు సంపత్‌రెడ్డి అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని శ్రీకాంత్ తెలిపారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై సంబరాలు

శ్రీరాంపూర్, మార్చి 15 : రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై నస్పూర్ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు నిర్వహించారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు అనుమాండ్ల వెంకటరెడ్డి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రెడ్డి కార్పొరేషన్ కోసం పోరాడుతున్నామన్నారు. రెడ్డి కులస్తుల్లోనూ ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుతో వారికి మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దూడిపాల విజయపాల్ రెడ్డి, కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, పాకాల మహిపాల్ రెడ్డి, అనరెడ్డి సమ్మిరెడ్డి, కొమ్మిడి మల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి స్పందన రావడం, 16 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి కుల సంఘాలకు ప్రత్యేక గౌరవించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌వెంకటస్వామి చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని చెప్పారు. పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మత్తమారి సూరిబాబు, ముచ్చర్ల మల్లయ్య, చిన్నరాజం, శారద, జయరాం, నయీం, శ్రీనివాస్, రాము, రాయలింగు, సత్యనారాయణ, సతీష్, శ్యాం, కృష్ణమోహన్, ఓజియార్, రాజారత్నం, కన్నయ్య, మల్లేష్, రాజబ్రహ్మం, వెంకటి, సత్తిబాబు, నర్సింగ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటి తొట్లు

- దాహార్తితో అల్లాడుతున్న పశువులు



నర్సింగాపురంలో నిరుపయోగంగా ఉన్న నీటి తొట్టి



నల్లా వద్ద దాహం తీర్చుకుంటున్న పశువులు

జైపూర్, మార్చి 15: మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నియోజకవర్గంలోని గ్రామాల్లో జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. వేసవిలో పశువుల కు నీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో నీటి తొట్టిలను నిర్మించగా వాటి నిర్వహణ సరిగ్గా లేక నిరుపయోగంగా మారాయి. పంచాయతీల ఆధ్వర్యంలో కొనసాగే మోటారు బావుల నుంచి పశువుల నీటి తొట్లకు నీటిని సరఫరా చేయాల్సి ఉండగా పట్టించు కునే వారే కరువయ్యారు. దీంతో పశువులు దాహం తీర్చుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నాయి. కొన్ని గ్రామా ల్లో తొట్టిలు ధ్వంసమై శిథిలావస్థకు చేరాయి. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల్లోని నీరు ఎండకు అడుగంటి పోతున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన తొట్లు వృధాగా వదిలేయడంతో పశువుల దాహార్తి తీరక అల్లాడుతున్నాయి. గ్రామాల్లో గొర్రెలు, మేకలు, పశువులు ఇతర జీవాల కాపర్లు నీటి తొట్లపై ఆధారపడుతున్నారు. అధికారులు నీటి తొట్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యాపారులకు జరిమానా

జన్నారం, మార్చి 15: పొనకల్‌లో చికెన్ దుకాణదారులు రోడ్లపై, చుట్టు పక్కల వ్యర్థాలను వేయడంతో పంచాయతీ ఈవో రాహుల్ శుక్రవారం రూ. 500 చొప్పున జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

లక్సెట్టిపేటరూరల్, మార్చి 15: లక్సెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ బొప్పు సతీష్ పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం కోసం క్రమశిక్షణతో చదవాలని సూచించారు. వార్షిక పరీక్షల్లో భయం వీడి బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం ఎస్సై బదిలీ

జన్నారం, మార్చి 15: జన్నారం ఎస్సై సతీష్‌ను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. సతీష్ రామగుండంకు బదిలీ కాగా ఆయన స్థానంలో మంచిర్యాల 3 టౌన్ ఎస్సై రాజవర్ధన్ బదిలీపై జన్నారం వచ్చారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

బెల్లంపల్లి, మార్చి 15: ఎండాకాలం దృష్ట్యా పట్టణంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నీటి కొరత నివారించేందుకు బోర్‌వెల్ మెటీరియల్, నిర్వహణకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే దళిత సంఘాల అభ్యర్థన మేరకు కాంటా చౌరస్తాను అం బేద్కర్ చౌరస్తాగా నామకరణం చేయడానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. పట్టణంలో పారిశుధ్య సమస్య లేకుండా చూస్తామన్నాని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం గ్రామ కార్యవర్గం

భీమిని, మార్చి 15: మండలంలోని చిన్నగుడిపేట మత్స్య సహకార సంఘా కార్యవ ర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మంచిర్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమక్షంలో సంఘ చైర్మన్‌గా పిడుగు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పులబోయిన భీమయ్య, ఉపాధ్యక్షుడుగా మేక తిరుపతి, డైరెక్టర్లుగా టేకం శ్రీనివాస్, మొండి, రాములు, మధు, శ్రీశైలం, ధోనిలను ఎన్నుకున్నారు. సభ్యులకు ఎన్నికల అధికారి ప్రసాదరావు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సభ్యుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎలాంటి సమస్య ఉన్నా సమావేశంలో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దుండగులపై చర్యలు తీసుకుంటాం

భీమారం, మార్చి 15: భీమారం మండలంలోని పోతనపల్లి శివారులో గల కంపార్టుమెంట్ 66లో గుర్తు తెలియని దుండగులు అటవీ ప్రాంతంలోని భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో 50 చెట్లు నరికివేశారని, వారిపై చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్‌వో రామకృష్ణ అన్నారు. శుక్రవారం క్షేత్రస్థాయిలో చెట్లు నరికిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీసీ పుటేజీల ఆధారంగా దుండగులను గుర్తిస్తామని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



వాంకిడి, బెజ్జూరులలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆసిఫాబాద్, మార్చి 15: మండలంలోని బూర్గుడ జడ్పీఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫేర్వెల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదాశివ్, సంతోష్, రామకృష్ణ, శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, ప్రేంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని ఎంఈవో మనుకుమార్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 10వతరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఇందురావ్, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం అలరించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు 9వతరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో హంగామా చేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు అరుణ, మారుబాయిని సత్కరించారు. బీజేపీ నాయకుడు తిరుపతి విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు.

తిర్యాణి: ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎంపీవో వెంకటేశ్వరస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జడ్పీపాఠశాలలో నిర్వహించిన పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థులకు సర్టిఫికేట్ ఫైల్స్ అందజేత



విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఫైల్స్ అందజేస్తున్న శ్రీనివాస్ రావు

కాగజ్‌నగర్ టౌన్, మార్చి 15: కాగజ్‌నగర్ మండలంలోని గజ్జిగూడ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఫైల్స్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పరీక్షల్లో మెరుగైన జీపీఏ సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, పాఠశాల హెచ్‌ఎం వరలక్ష్మి విద్యార్థులకు ఫైల్స్, తదితర సామగ్రిని అందజేశారు. సోమవారం నుంచి ఎస్సెస్సీ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండలశాఖ ప్రధానకార్యదర్శి పత్తిపాక శ్రావణ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సరస్వతి, మొండయ్య, మనోజ్, వనిత, అన్నపూర్ణ, సునీత, ఝాన్సి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



బెజ్జూరులో శువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్

బెజ్జూరు, మార్చి 15: రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గోల్కొండకాలనీలో వెటర్నరీ అసిస్టెంట్ జితేందర్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు టీకాలు వేశారు.

కెరమెరి: పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేయించాలని ఎంపీపీ మోతీరాం అన్నారు. శుక్రవారం ఆయన కెరమెరిలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిపశువుల పెంపకందారులు తమ పశువులకు టీకాలు వేయించాలన్నారు.

సింగరేణి ప్రభావిత ప్రాంత వాసులకు ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న జీఎం రవి ప్రసాద్


రెబ్బెన, మార్చి 15: సింగరేణి ఔట్ సోర్సింగ్ కార్మికులుగా సింగరేణి ప్రభావిత ప్రాంత వాసులు, గనుల కోసం నిర్వాసితులు అయినవారికి ప్రాధాన్యత ఇవ్వాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి రవి ప్రసాద్ అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో బెల్లంపల్లి ఏరియాలోని కాంట్రాక్టర్లు, సివిల్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత ప్రాంత వాసులకు 80శాతం స్థానికులకు అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో డీజీఎం (సివిల్) ఆర్ సతీష్‌బాబు ఈఈ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో రామకృష్ణ

చింతలమానేపల్లి, మార్చి 15: రైతులు మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు పాటించాలని వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రాపూర్, బాలాజీ అనుకోడ గ్రామాల్లో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈవో విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సిర్పూర్‌లో బీఆర్‌ఎస్ ఖాళీ

- కాంగ్రెస్‌లో చేరిన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే కోనప్ప
- బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తుతో మారిన సమీకరణాలు
- అయోమయంలో బీఎస్పీ కార్యకర్తలు
- బలపడుతున్న కాంగ్రెస్ పార్టీ

కాగజ్‌నగర్, మార్చి 15: సిర్పూరు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) ఖాళీ అయింది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గురువారం రాత్రి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, వైస్‌చైర్మన్ రాజేందర్‌తో సహా పలువురు కౌన్సిలర్లు, ఆయా మండలాలకు చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు కూడా చేరటంతో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పూర్తిగా ఖాళీ అయింది.

వారం రోజుల క్రితం బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తులు కుదుర్చుకోవటం తోనే తాను పార్టీ వీడుతున్నట్లు మాజీఎమ్మెల్యే కోనప్ప ప్రకటించారు. ఎన్నికల సమయంలో తనకు ప్రత్యర్థిగా ఉన్న ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌తో బీఆర్‌ఎస్ పార్టీ పొత్తు పెట్టుకోవ డం నచ్చక తాను పార్టీని వీడినట్లు ప్రకటించారు. ప్రస్తుతం పార్టీ నుంచి కోనేరు కోనప్ప వెళ్లిపోవ టంతో ఆ స్థానం ఎవరికి కేటాయిస్తారన్నది ఇంతవరకు ప్రకటించలేదు. కాగా హైదరాబాద్‌లో ఉమ్మడిజిల్లా బీఆర్‌ఎస్ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ సమావేశం నిర్వహించి ఇక్కడి పరిస్థితులపై వాకబు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం బీఆర్ ఎస్ జిల్లా బాధ్యతలు ఎవరికి కేటాయిస్తారు అనే అంశం ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

ఉమ్మడి ఆదిలాబాద్ ఎంపీగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కును ప్రకటించగా ఉమ్మడి జిల్లాలో ప్రచారం చేసేందుకు క్యాడర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. కాగజ్‌నగర్‌లోనే బీఆర్ ఎస్ బహిరంగ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. బీఆర్ ఎస్ పార్టీలో కీలకనాయకులు లేకపోవటంతో కొంత మంది కార్యకర్తలు హైరనా పడుతున్నారు. తాము నమ్ముకున్న పార్టీకి పగ్గాలు పట్టే వారే లేని పరిస్థితి రావటంపై ఆందోళన చెందుతున్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తుతో మారిన సమీకరణాలు..

బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తుతో ఉమ్మడి జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారాయి. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీకి సిర్పూరు బరిలో ఉన్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 40వేల ఓట్లు వచ్చా యి. రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇంత ఓట్లు రాలేదు. త్వరలోనే జరిగే ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీఎస్పీ కలిసి పాల్గొంటున్నాయి. బీఎస్పీకి రాష్ట్రంలో రెండు చోట్ల సీట్లను కేటాయించారు. ఒకటి నాగర్‌కర్నూల్, మరొకటి హైదరాబాద్. ఈ ప్రాంతంలోనే బీఎస్పీకి అధిక ఓట్లు వచ్చాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎంపీ సీటు బీఎస్పీకి వచ్చేట్టు చూడాలని ఈ ప్రాంత కార్యకర్తలు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై వారం రోజులుగా ఒత్తిడి తెస్తున్నారు. హైదరాబాద్‌లో రెండుమార్లు మాజీ సీఎం కేసీఆర్‌తో చర్చలు జరిపినా కూడా బీఎస్పీకి సీటు కేటాయించకుండా బీఆర్‌ఎస్‌కే కేటాయించారు. దీంతో సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి సిడాం గణపతి ఇంట్లో శుక్రవారం సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గిరిజన నాయకుడు సిడాం గణపతి ఉండగా, ఎంపీ సీటు ఎందుకు దక్కించుకోలేదన్నది ఈ ప్రాంత కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు. సిడాం గణపతికి గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్‌గా చేసిన అనుభవం ఉండగా, ఎందుకు కేటాయించనలేదన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో అధిక ఓట్లు తెచ్చిన నియోజకవర్గాన్ని కాదని ఇతరచోట్ల తీసుకోవటం పట్ల కూడా బీఎస్పీ కార్యకర్తలు తమ భవిష్యత్తుపై చర్చించుకుంటున్నారు.బీఎస్పీలో ఉందామా..? లేక ఇతర పార్టీలోకి పోదామా..? అనే అంశాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుందామని చర్చించు కుంటున్నారు.

పోషణ పక్షోత్సవాలు



ఆసిఫాబాద్‌లో గర్భిణులకు శ్రీమంతం నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 15: ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట సెక్టార్‌లోని వట్టివాగు(ఆర్ఆర్‌కాలనీ), పాడిబండ గ్రామపంచాయతీల్లో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. చిరుధాన్యాలతో కూడిన ఆహారంలో అధిక పోషకాలు ఉంటాయని సూపర్‌వైజర్ సోంబాయ తెలిపారు. అలాగే చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. సజ్జలు, రాగులు, కొర్రలు, అరికెలు, సామలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, సరోజ, రాజేశ్వరి, లక్ష్మి, పార్వతి, నిర్మల, రత్నమాల, సరోజ, లక్ష్మి, ఆశావర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకుంటే మంచి పోషకాలు లభిస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నబినం, పార్వతిపేట గ్రామాల్లో నిర్వ హించిన పోషణపక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, కల్పన, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ డిపో మేనేజర్‌గా విశ్వనాథ్

ఆసిఫాబాద్, మార్చి 15: ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విశ్వనాథ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీధర్ హైదరాబాద్‌లోని రాణిగంజ్ డిపోకుబదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో తొర్రూర్ డీఎంగా పని చేస్తున్న విశ్వనాథ్ ఆసిఫాబాద్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఉద్యోగులు, కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.



డీఎంగా బాధ్యతలు చేపడుతున్న విశ్వనాథ్

క్రీడా పాఠశాల ఉమ్మడి జిల్లా ఎంపిక పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు, ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 15: ఆసిఫాబాద్ గిరిజనక్రీడా పాఠశాలలో ప్రవేశ ఎంపికపోటీలను శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆదర్శగిరిజన క్రీడాపాఠశాలలో ఏటీడీవో క్షేత్రయ్య ప్రారంభించారు. నాలుగు జిల్లాల నుంచి 85మంది విద్యార్థులు పాల్గొనగా 40మందిని ఎంపిక చేశామని క్రీడాఅధికారి మీనారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏసీఎంవో పి ఉద్దవ్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, క్రీడల అధికారి జీవరత్నం, పీడీలు, పీఈటీలు, కోచ్‌లు మధుసూదన్, కృష్ణమూర్తి, విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, నర్సయ్య, సంగీత, వరలక్ష్మి, కృష్ణ, రవీందర్, మంగపతి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కొండయ్య(ఫైల్)

వాంకిడి, మార్చి 15: మండలకేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన పాగ్దే కొండయ్య(53) ఈ నెల 11నఇంట్లో ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఎస్సైసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొండయ్య తాను పని చేసే సీఎఫ్‌సీ ప్రదేశంలో జ్వరం రావడంతో ఇంటికి తిరిగి వచ్చాడు. ఒక్కసారిగా కళ్లు తిరిగి కింద పడిపోవ డంతో కుడి కణితకు తీవ్ర గాయమై స్పృహకోల్పోయాడు. దీంతో అతనిభార్య వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడిఉంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెం దాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన

పెంచికలపేట, మార్చి 15: మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో శుక్రవారం కాగజ్‌నగర్ బాలాజీ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈకేవైసీ, మొబైల్ నెంబరు అప్‌డేట్, సబ్సిడీ తదితర సేవలపై అవగాహన కల్పించారు. వివరాలు అప్‌డేట్ చేసుకుంటే గ్యాస్ డెలివరీలో ఎలాంటి సమస్యలుండవన్నారు.

యువత ఒక లక్ష్యంతో ముందుకు సాగాలి



ఆసిఫాబాద్‌లో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క



జోగేఘాట్‌లో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఆసిఫాబాద్, మార్చి 15: నిరుద్యోగ యువత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకుసాగాలని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎస్టీ స్టడీ సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. యూట్యూబ్‌లలో ఐఏఎస్‌ల మోటివేషన్ కథనాలను వీక్షించి ఐపీఎస్‌లు కావాలన్నారు. తాను4నుంచి 10వ తరగతి వరకు ములుగు ఎస్టీబాలికల పాఠశాలలో చదువుకున్నానని ఆతర్వాత తుపాకీ పట్టానన్నారు. ఏదో రకంగా ప్రజలకు ఉపయోగపడాలనే సంకల్పంతో అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చానన్నారు. నక్సలైట్ కేసులలో ఏ కోర్టులో చేతులు కట్టుకొని నిలుచున్నానో అదేకోర్టులో న్యాయవాదిగా పని చేశానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయంలోకి వచ్చానన్నారు. మనిషి నిరంతరవిద్యార్థి అని జ్ఞానాన్ని పొందడం అపవద్దన్నారు. స్టడీసర్కిల్‌లో అవసరమైన సౌకర్యాల ఏర్పాటుకు ఎస్‌డీఎఫ్ నిధులను కేటాయిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు, స్టడీ సర్కిల్ అధ్యాపకులు మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, ఎస్పీ సురేష్ కుమార్, జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, కాంగ్రెస్ నాయకులు శ్యాంనాయక్, గణేష్ రాథోడ్, స్టడీ సర్కిల్ అధ్యాపకులు ఊశన్న, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

పాఠకుల సౌకర్యార్థం కేంద్ర గ్రంథాలయం..

పాఠకుల సౌకర్యార్థం అన్నిసౌకర్యాలతో జిల్లాకేంద్రంలో గ్రంథాలయాన్ని ప్రారంభించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో రూ.1.50కోట్లతో నిర్మించిన గ్రంథాలయభవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పాఠకులతోపాటు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకోసం గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యం..

ఆసిఫాబాద్‌రూరల్: ప్రజాసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధానలక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం మండలంలో అసంపూర్తిగా ఉన్న గుండి వంతెన నిర్మాణపనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వంతెననిర్మాణం ఆలస్యం కావడానికి గల కారణాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందవెల్లి, గుండి వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేలా చుస్తామన్నారు. జిల్లాలో ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్న వారు ఉన్నారని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడానికి ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వివిధ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా అసిఫాబాద్, రెబ్బెన, కెరమెరి, వాంకిడి, తిర్యాణి మండలాలకు చెందిన పలువురు మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి సీతక్క పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

భీం పోరుగడ్డ 12గ్రామాల అభివృద్ధికి కృషి

కెరమెరి: జోడేఘాట్ అనుబంధ బాబేఝరి, పిట్టగూడ, లైన్‌పటార్‌తోపాటు 12గ్రామాలకు ఇళ్లు, రోడ్లు, మౌళిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ఆమె జోడేఘాట్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కుమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే కోలాం గిరిజన పోరాట వీరుడు కుమరం సూరు విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భీం సమాధి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మ్యూజియంలో గిరిజన సంస్కృతి సంప్రదాయాల ప్రతి బింబాలైన గుస్సాడీ ప్రతిమలు, గిరిజన నాయకుల పోరాటాలు, గిరిజన కళాఖండాలు, ఆదివాసీల ఆత్మబంధువు మానవ పరిమాణ సిద్ధాంతకర్త హైమన్‌డార్ఫ్, బెట్టి ఎలిజిబెత్ ఫొటోలు ఆసక్తిగా తిలకించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హిస్టారికల్ హబ్‌గా జోడేఘాట్ అభివృద్ధికి చేస్తామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంతంపై ప్రత్యేక అభిమానముందని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజే గత ప్రభుత్వం జోడేఘాట్ గ్రామస్థుల కోసం మంజూరు చేసిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పురోగతిపై నివేదికలు తెప్పించుకున్నారని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఇటీవల గిరిజనుల అభ్యున్నతి కోసం కుమరంభీం పేరుతో కార్పొరేషన్ సైతం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే జోడేఘాట్ నుంచి మోవాడ మీదుగా ఆసిఫాబాద్ రోడ్డు నిర్మాణానికి కృషిచేస్తామని తెలిపారు. జోడేఘాట్‌లో భూగర్భజలాలు పెంపొందించేందుకు చెరువుల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ మాట్లాడుతూ భీంపేరుతో గిరిజనుల అభ్యున్నతి కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో యావత్ గిరిజన జాతి ఆయనకు రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జోడేఘాట్, బాబేఝరి గ్రామాలలో హరిత టూరిజం ద్వారా హోటల్ నిర్మాణానికి చర్యలు చేపడుతామన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే సందర్శ కులకు బస ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేష్‌కుమార్, జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, డీఆర్వో లోకేశ్వర్‌రావు, ఏఎస్పీ ప్రభాకర్‌రావు, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, శ్యాంనాయక్, గణేష్ రాథోడ్, డీఎస్పీ సదయ్య, డీపీవో భిక్షపతి, డీఆర్డీవో సురేందర్, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, డీఈఈ కృష్ణ, ఎంపీటీసీ మల్లేష్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రవిందర్, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సదానందం, డీపీవో భిక్షపతి, డీఆర్డీవో సురేందర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌అండ్‌పీసీ సమస్యలు పరిష్కరించండి

శ్రీరాంపూర్, మార్చి 15: సమస్యలు పరిష్కరించాలని శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరాంపూర్‌కు వచ్చిన సెక్యూరిటీ జీఎం దీక్షితులుకు వినతిపత్రం అందించారు. యూనియన్ ఉపప్రధాన కార్యదర్శులు కె వీరభద్రయ్య, ముష్కె సమయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా మాట్లాడుతూ, డివిజన్‌లో ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది కొరత అధికంగా ఉందన్నారు. ఆయా పోస్టులు భర్తీ చేసేందుకు ఇంటర్నల్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలన్నారు. చెక్‌పోస్టులను ఆధునీకరించాలని, వేసవిదృష్ట్యా చెక్‌పోస్టుల వద్ద కూలర్లు, చల్లని తాగునీరు, కుర్చీల ఏర్పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్‌ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, పిట్ కార్యదర్శి ఆడెపు మల్లికార్జున్, అఫ్రోజ్‌ఖాన్, అశోక్ పాల్గొన్నారు.

పదోన్నతులతో ఉద్యోగులపై బాధ్యత పెంపు

శ్రీరాంపూర్, మార్చి 15: పదోన్నతులతో ఉద్యోగులపై మరింత బాధ్యత పెరుగుతుందని శ్రీరాంపూర్ ఓసీపీ పీవో టి శ్రీనివాస్ అన్నారు. ఓసీపీలో యాక్టింగ్ ఆధారంగా పదోన్నతులుపొందిన ఉద్యోగులకు శుక్రవారం గనిఆవరణలో పత్రాలు అందించారు. కార్యక్రమంలో మేనేజర్ సుధీర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, ఇంజనీర్‌చంద్రశేఖర్, పిట్‌కార్యదర్శి మోతె లచ్చన్న, రక్షణాధికారి ఐ.శ్రీనివాస్, సంక్షేమాధికారి శంకర్ పాల్గొన్నారు.

వెల్డర్ పోస్టులు మంజూరు చేయాలి

శ్రీరాంపూర్, మార్చి 15: సింగరేణిలో ఇటీవల విడుదలచేసిన ఎక్స్‌టర్నల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో వెల్డర్‌పోస్టులు ప్రకటించకపోవడంపై నిరుద్యోగులు నిరాశ చెందుతున్నారు. ఈమేరకువారు శుక్రవారం ముఖ్యమంతి రేవంత్‌రెడ్డికి, సింగరేణి సీఎండీ ఎన్‌బలరాంకు ట్విట్టర్(ఎక్స్)ద్వారా వినతిపత్రంపంపారు.ప్రతి నోటిఫికేషన్‌లో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ పోస్టులతోపాటు వెల్డర్ పోస్టులు కూడా 50కిపైగా ఇచ్చేవారని తెలిపారు. ఈసారిమాత్రం ఆ ఊసేలేదని పేర్కొన్నారు. ఎంతోమంది వెల్డర్ ట్రేడ్ చేసి నిరుద్యోగులుగా ఉన్నారని, త్వరలో వారికి అర్హత వయస్సు కూడా దాటిపోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. తమవిజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొనివెంటనే వెల్డర్,టర్నర్‌పోస్టులు ప్రకటించి, మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.

70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

- రూ.37వేల కోట్ల టర్నోవర్
- రోజుకు 2.45లక్షల టన్నులు వెలికితీయాలి: సీఎండీ బలరాం

శ్రీరాంపూర్, మార్చి 15: ఈఏడాది మార్చి31 నాటికి 70మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీయాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని సింగరేణిభవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి రోజు 2.45లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు, విద్యుత్ అమ్మకం ద్వారా రూ.37వేల కోట్లు సంపాదించామని, గతేడాదితో పోలిస్తే ఇది12శాతం అధికమన్నారు. వేసవిలో విద్యుత్‌వినియోగం క్రమంగా పెరుగుతోందని, సింగరేణితో ఒప్పందంఉన్న అన్నికంపెనీలకు సరిపోయినంత బొగ్గును రవాణాచేయాలని అధికారులను ఆదేశించారు.

ఇంటర్నల్ ఉద్యోగాలు..

యువత, కార్మికులకు సదావకాశం

సింగరేణిలో ఇంటర్నల్ ఉద్యోగాలు.. యువత, కార్మికులకు సదావకాశంలాంటివని సీఎండీ ఎన్ బలరాం అన్నారు. ఉన్నతచదువులు చదువుకొని కారుణ్య నియామకాల ద్వారా సంస్థలో చేరిన16వేల మంది యువత బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా పని చేస్తున్నారన్నారు. వారిలో చాలామంది జనరల్‌డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ, డిప్లొమా, ఐటీఐ అర్హతలు ఉన్నాయన్నారు. వీరి అర్హతలనుబట్టి ఇంటర్నల్ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. 986పోస్టులు ఇంటర్నల్ అభ్యర్థులతో, 599పోస్టులు బయటి వ్యక్తులతో (ఎక్స్‌టర్నల్) భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

సింగరేణిలో 1140 పోస్టులు ఖాళీ: జీఎం పర్సనల్

మందమర్రిటౌన్, మార్చి 15: సింగరేణిలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి సీఎండీబల్‌రాం ఆదేశాలమేరకు ప్రత్యక్ష భర్తీకి ఆదేశాలు జారీచేశామని జీఎం పర్సనల్‌వెల్ఫేర్ బసవయ్య తెలిపారు. శుక్రవారం ఒకప్రకటనలో వివరాలు వెల్లడించారు. 327పోస్టులు ప్రత్యక్ష నియామక పద్ధతిలో, 813పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదేశాలు జారీచేశామన్నారు. గతనెలలోనే నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు. ఎక్స్‌టర్నల్ పోస్టులకు ఈఅండ్‌ఎం పోస్టులు 42, మేనేజ్‌మెంట్ ట్రైనీ సిస్టం పోస్టులు 7, నాన్ ఎగ్జిక్యూటివ్ కాడర్ జూనియర్ ఇంజనీర్ పోస్టులు 100, అసిస్టెంట్ ఫ్లోర్‌మెన్ మెకానికల్ 6, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ఎలక్ట్రికల్ పోస్టులు 24, ఫిట్టర్ ట్రైనీ పోస్టులు 47, ఎలక్ట్రిషియన్ ట్రైనీ పోస్టులు 98ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు ఏప్రిల్ 17నుంచి మే5 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం సింగరేణి సంస్థ వెబ్‌సైట్ https//scclmines.com చూడాలని తెలిపారు. ఇంటర్నల్ భర్తీకి సంబంధించి ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీపోస్టులు 22, అండర్‌మేనేజర్ 20, జూనియర్ అకౌంట్‌ఆఫీసర్ పోస్టులు 6, నాన్ ఎగ్జిక్యూటివ్‌క్యాడర్‌లో జూనియర్ అసిస్టెంట్‌పోస్టులు360, జూనియర్ మైనింగ్ ఇంజనీరింగ్ ట్రైనీ జెఎంఈటీ 100, అసిస్టెంట్‌ఫోర్‌మెన్(మెకానికల్) ట్రైనీపోస్టులు 10, అసిస్టెంట్‌ఫోర్‌మెన్ ఎలక్ట్రికల్ పోస్టులు 25, ఫిట్టర్ ట్రైనీ123, ఎలక్ట్రిషియన్ ట్రైనీ 133, వెల్డర్‌ట్రైనీ14ఉన్నాయని పేర్కొన్నారు. వీటికి సంబంధించి అర్హులైన వారందరూ మార్చి20నుంచి 30తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చనితెలిపారు. దీనికిసంబంధించి సింగరేణి వెబ్‌సైట్ https//scclmines.com చూడాలని తెలిపారు. ఇప్పటివరకు ఎక్స్‌టర్నల్ 600 పోస్టులకు నోటిఫపికేషన్ ఇచ్చామని తెలిపారు. సంస్థలో ఖాళీగా ఉన్నటువంటి 1241ఇంటర్నల్ పోస్టులకు గాను ఇప్పటికి వరకు 986పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామని తెలిపారు. 60ఈపీ ఆపరేటర్ పోస్టులు భర్తీచేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. అదేవిధంగా ఆయా విభాగాల్లో ఖాళీగాఉన్న 200పోస్టులు ప్రమోషన్‌పద్ధతిలో త్వరలోనేభర్తీ చేస్తున్నామన్నారు. ఈపోస్టులన్నీ రాతపరీక్ష ఆధారంగా మెరిట్ ప్రాతిపదికపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు ఎవరూ చేజార్చుకోవద్దన్నారు. రాత పరీక్షలకు ప్రిపేర్ అయ్యి ఉద్యోగాలు సాధించాలన్నారు.

బదిలీపై వెళ్తున్న డీఎంకు ఘనంగా వీడ్కోలు



డీఎం శ్రీధర్ దంపతులను సన్మానించిన ఉద్యోగులు

ఆసిఫాబాద్, మార్చి 15: ఆసిఫాబాద్ డిపోమేనేజర్‌గా పనిచేసి హైదరాబాద్ రాణిగంజ్ డిపోకు బదిలీపై వెళ్తున్న శ్రీధర్‌కు శుక్రవారం సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో శ్రీధర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల, మార్చి 15: మండలంలోని గుండాయిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని గుడ్లబోరి ఫీడర్, కౌటాల సబ్‌స్టేషన్ పరిధిలోని విజయనగరం ఫీడర్‌లో 11కేవీ విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా శనివారం గుడ్లబోరి, వైగాం, టేకంగూడ, రన్‌వెల్లి, విజయనగరం, తాజ్‌నగర్ గ్రామాల్లో ఉదయం 10.30నుంచి సాయంత్రం 4.30గంటలవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈరవీందర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

హోటల్ యజమాని కుటుంబానికి పరామర్శ

సిర్పూర్(టి), మార్చి 15: మండలకేంద్రంలోని హోటల్‌యజమాని నహీం అహ్మద్‌ఖాన్ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతిచెందడంతో శుక్రవారం మాజీఎమ్మెల్యే కోనేరుకోనప్ప, జడ్పీచైర్మన్ కోనేరుకృష్ణారావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట నాయకులు ఉన్నారు.

ప్రభుత్వపథకాలకు దూరమైన వారిని ఆదుకోవాలి

చింతలమానేపల్లి, మార్చి 15: ప్రభుత్వం అందించే ఆరుగ్యారెంటీ పథకాలు అందని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీడీవో ప్రసాద్‌కు బాబాసాగర్ గ్రామస్థులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్ చేయకపోవడంతో ఆరుగ్యారంటీ పథకాలకు దూరమవుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు తారాబాయి, అంకుబాయి, కమల, సునీత, కమల, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నవ్య | చిత్రజ్యోతి
శనివారం • 16 మార్చి 2024
cinema@andhrajyothy.com

మధుబాల బయోపిక్



అలనాటి అందాల తార, ప్రేక్షక హృదయాలను దోచిన వెండితెర సామ్రాజ్ఞి, దివంగత బాలీవుడ్ నటి మధుబాల జీవితాన్ని సెల్యులాయిడ్‌పైకి తీసుకురానున్నారు. 'మొఘల్ ఈ అజమ్', 'చల్తీ కా నామ్ ఘాడీ', 'మిస్టర్ అండ్ మిస్సెస్ 55' వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో ఆమె మెరిశారు. తన అందంతో, నటనతో బాలీవుడ్ 'మార్లిన్ మన్రో'గా, 'లివింగ్ తాజ్ మహల్'గా కితాబులందుకున్నారు. ఈ చిత్రానికి టైటిల్ 'మధుబాల:ది వీనస్ ఆఫ్ ఇండియన్ సినిమా'. ఈ బయోపిక్‌కు బాలీవుడ్ చిత్రం 'డార్లింగ్స్' ఫేమ్ జస్మీత్ కే రీన్ దర్శకత్వ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ , బ్రివింగ్ థాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కలసి సంయుక్తంగా నిర్మించనున్నాయి. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ ఈ విషయాన్ని శుక్రవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. "అందానికీ, అభినయానికీ నిలువెత్తు నిదర్శనమైన మధుబాల జీవితాన్ని వెండితెరపైకి తీసుకురాబోతున్నాం. ఆమె జీవిత ప్రయాణాన్ని, భారతీయ చలన చిత్ర రంగంపై ఆమె వేసిన ముద్రను ఓ దృశ్య కావ్యంగా మలవనున్నాం. ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నందుకు చెప్పలేనంత సంతోషంగా ఉన్నాం. తన సమ్మోహనమైన సౌందర్యంతో ఆనాటి తరాన్ని అలరించిన అందాల దేవతను వెండితెరపై దర్శించి, పులకించి పోవడానికి.. ఆమె నటనాపటిమను చూసి ఆశ్చర్యచకితులవ్వడానికి సిద్ధమవ్వండి" అంటూ పేర్కొంది. ఈ బయోపిక్‌లో మధుబాల పాత్రను ఎవరు పోషిస్తున్నారనే ఆసక్తి అందరిలోనూ ఏర్పడగా.. అలియా భట్, కృతి సనన్, త్రిప్తి దిమ్రి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.



మంచి హిట్ ఇచ్చారు.. థాంక్స్

గోపీచంద్

గోపీచంద్ హీరోగా కన్నడ దర్శకుడు ఎ హర్ష రూపొందించిన 'భీమ' చిత్రం ఇటీవల విడుదలై ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన థాంక్స్ మీట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ ' ఇంతమంచి విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. రెండు క్యారెక్టర్స్‌లో చక్కని వేరియేషన్స్ చూపించారని అంటున్నారు. గ్రాఫిక్స్, యాక్షన్ , కామెడీ అద్భుతంగా



కుదిరాయి. ఇంత మంచి కథ తీసుకువచ్చి, కమర్షియల్ ప్యాక్డ్ సినిమా తీసిన దర్శకుడు హర్షకు, ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించిన నిర్మాతలు రాధామోహన్, శ్రీధర్‌కు కృతజ్ఞతలు. పరీక్షలు అయిపోయాయి కాబట్టి ఇంకా సినిమా చూడని వారు థియేటర్‌కు వెళ్లి సినిమా చూడండి' అని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న దర్శకుడు మారుతి మాట్లాడుతూ 'కన్నడ దర్శకుడు హర్ష తెలుగు ప్రేక్షకుల నాడిని పట్టుకుని సినిమాను ఆద్యంతం గ్రిప్పింగ్‌గా తీశారు. పతాక సన్నివేశాలు సినిమాకే హైలైట్' అని ప్రశంసించారు. మరో దర్శకుడు సంపత్‌నంది మాట్లాడుతూ 'మైథాలజీ, ఫాంటసీ అంశాలు జోడించి తీసిన మంచి కమర్షియల్ సినిమా 'భీమ'. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్ చూస్తుంటే పరశురాముడు ఇలాగే ఉంటాడమో అనిపించింది' అన్నారు. ముంబైలో సినిమా చూశాననీ, ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారని హీరోయిన్ మాళవిక చెప్పారు. తన తొలి తెలుగు చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు దర్శకుడు హర్ష. రోజురోజుకీ కలెక్షన్లు పెరుగుతున్నాయని చెబుతూ మంచి విజయం అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు నిర్మాత రాధామోహన్.

మరింత సరళంగా సినిమా సర్టిఫికేషన్ రూల్స్

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సినిమాటోగ్రఫీ 2024(సినిమా సర్టిఫికేషన్) నిబంధనలను విడుదల చేసింది. ఈ ప్రక్రియలో గణనీయమైన మార్పులు చేసింది. 1983 నుంచి కొనసాగుతున్న విధానాలలో కొన్ని మార్పుల్ని తీసుకువచ్చింది. ఈ మార్పుల వల్ల ఆన్‌లైన్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ప్రక్రియ మరింత సులువవుతుందని ప్రసార శాఖ ప్రకటించింది. కొత్త నిబంధనల వల్ల పారదర్శకత పెరిగి వాణిజ్యపరంగా చిత్ర పరిశ్రమకు మరింత మేలు జరుగుతుంది. పూర్తి స్థాయిలో డిజిటల్ సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా, సర్టిఫికేషన్‌కు పట్టే కాలం చాలావరకూ తగ్గుతుందని పేర్కొంది. ఇకపై వయసును బట్టి ప్రేక్షకులను ఏడేళ్లపైన, 13 ఏళ్లపైన, 16 ఏళ్లపైన మూడు కేటగిరీలుగా విభజించి సర్టిఫికెట్ జారీ చేయనుంది.

భయపెట్టే అనన్య


సుమన్ ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'అనన్య'. జయరామన్, చందన జంటగా నటించారు. ప్రసాద్‌రాజు బొమ్మిడి దర్శకత్వంలో జంధ్యాల గంగాధర శర్మ నిర్మించారు. ఈ నెల 22న విడుదలవుతోంది. ఇటీవలే చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన చిత్రమిది, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా రూపొందించామని దర్శకుడు తెలిపారు. సినిమా ఆద్యంతం ఉత్కంఠ కలిగిస్తుంది, ఈ జానర్‌లో ట్రెండ్ సెట్ చేస్తుంది అని నిర్మాత తెలిపారు.




మలయాళ చిత్రం...
కలెక్షన్ కింగ్



కథను, కథనంలో కొత్తదనాన్ని నమ్ముకొని చేస్తున్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మలయాళ చిత్రసీమకు గౌరవాన్ని తెచ్చిపెడుతోంది. కమర్షియల్ హంగులు, రొటీన్ మసాలా అంశాలు లేకున్నా అక్కడి సినిమాలు బాక్సాఫీసును దున్నేస్తున్నాయి. రైటింగ్‌లో లేనిది టేకింగ్‌లో రాదు అనే సూక్తిని మలయాళ చిత్రసీమ మొదటి నుంచి నిక్కచ్చిగా పాటిస్తోంది. కాబట్టే అక్కడ పరిమిత బడ్జెట్‌తో రూపొందిన ఎన్నో చిత్రాలు ఇప్పటివరకూ మంచి విజయాన్ని అందుకొంటూ చిన్న పరిశ్రమకు ఊపిరి పోస్తున్నాయి. ఇప్పుడు మలయాళ సినిమా మరింత ఎదిగింది. గడచిన రెండేళ్లుగా పరభాషల్లోనూ కమర్షియల్ విజయాలను అందుకుంటూ, భారతీయ చిత్ర పరిశ్రమలో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది. ఇటీవల కాలంలో మాత్రం అక్కడి సినిమాలు రూ. 100 కోట్లు, రూ. 150 కోట్ల వసూళ్లను అలవోకగా సాధిస్తున్నాయి. పలు భాషల్లో మలయాళ సినిమాలు డబ్ అవుతున్నాయి. మంచి విజయం సాధిస్తున్నాయి. ఓటీటీల్లోనూ మలయాళ సినిమాల హవా నడుస్తోంది. భాషలకు అతీతంగా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. వాణిజ్య హంగులకు పెద్ద పీట వేసే పరభాషా చిత్రాల్లోలా అవసరం లేకున్నా భారీగా ఖర్చు పెట్టడం, హీరోయిజాన్ని కీర్తించడానికి బిల్డప్పు సీన్లు లాంటి అవలక్షణాలకు మలయాళ చిత్రసీమ ఆమడ దూరం. మొదటి నుంచి అక్కడ సినిమాకు కథే హీరో. ఆ సూత్రాన్నే నమ్ముకొని ముందుకు సాగుతున్న ఈ తరం మలయాళ దర్శకులు తమ మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరిస్తున్నారు. కొత్త ఏడాదిలో తొలి మూడునెలల్లోనే అరడజను విజయాలు అందుకొని సరికొత్త ఉత్సాహంతో మలయాళ చిత్రసీమ దూసుకుపోతోంది.







పిశాచం పాత్రలో మమ్ముట్టి

ఈ కోవలో ముందుగా ప్రస్తావించాల్సిన చిత్రం 'భ్రమయుగం'. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఈ చిత్రంలో పోషించింది ఓ పిశాచం పాత్ర. మరే భాషలోనైనా ఆ స్థాయి ఉన్న నటుడు ఇలాంటి పాత్ర పోషించడమనేది ఇప్పుడున్న పరిస్థితుల్లో ఊహకైనా అందదు. ఇక సినిమాలో ఉన్నది మొత్తం మూడు పాత్రలే. కథ అంతా పాడుబడిన ఇంట్లోనే సాగుతుంది. సినిమా మొత్తం బ్లాక్ అండ్ వైట్‌లోనే తీయడం మరో విశేషం. 17వ శతాబ్దం నేపథ్యంలో సాగే కథలో ఓ ఒంటరి బాటసారి అడవిలో దారి తప్పి పాడుబడిన ఇంట్లోకి వెళ్లడం, తను అక్కడే బందీ అవడం, ఆ ఇంట్లో ఎదుర్కొన్న పరిస్థితుల నేపథ్యంలో సాగిన సినిమా ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. విడుదలైన మూడు వారాల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 55 కోట్ల వసూళ్లను సాధించింది.

ఈతరం ప్రేమలు

అగ్ర హీరోల సినిమాలే కాదు, అక్కడి నుంచి వస్తున్న లో బడ్జెట్ చిత్రాలు సైతం దేశవ్యాప్తంగా ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. ఆ కోవలో ముందుగా చెప్పాల్సింది 'ప్రేమలు' చిత్రం గురించే. మలయాళ హీరో ఫహద్ ఫాసిల్ నిర్మించిన ఈ చిత్రం అక్కడ రూ. 100 కోట్ల వసూళ్లను సాధించింది. దర్శకుడు రాజమౌళి తనయుడు ఎస్‌ఎస్ కార్తికేయ ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేశారు. గిరీష్ ఏ.డి దర్శకుడు. కాలేజీ నేపథ్యంలో సాగిన ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ తెలుగు ప్రేక్షకులను సైతం అమితంగా ఆకట్టుకుంది. కథానాయిక మమిత బైజు తెలుగునాట పాపులర్ అయ్యారు.

ఆల్‌టైమ్ రికార్డ్ మూవీ

యూత్ ఎంటర్టైనర్ 'మంజుమ్మెల్ బాయ్స్' చిత్రం ఇతర భాషల్లో సైతం వసూళ్ల దుమ్ము రేపుతోంది. రూ. 4 కోట్లతో నిర్మించిన ఈ చిత్రం నేటికి (23 రోజుల్లో) రూ. 175 కోట్లు వసూలు చేసింది. ఇప్పటిదాకా అత్యధిక వసూళ్లు సాధించిన మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించింది. ఇంకా బాక్సాఫీసు దగ్గర ఈ చిత్రం హవా నడుస్తోంది. 2006లో కొడైకెనాల్ గుహల్లో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా దర్శకుడు చిదంబరం ఈ చిత్రాన్ని రూపొందించారు. విహార యాత్ర కోసం కొండగుహల్లోకి వెళ్లిన స్నేహితుల బృందంలో ఓ యువకుడు లోయలో పడడం, అతన్ని కాపాడేందుకు మిగిలినవారంతా కలసి చేసిన ప్రయత్నాల నేపథ్యంలో కథ సాగుతుంది. త్వరలోనే ఈ చిత్రం తెలుగు వెర్షన్ ప్రేక్షకుల ముందుకు రానుంది.

మెప్పించిన మర్డర్ మిస్టరీ

ఫిబ్రవరిలో విడులైన 'అన్వేషిప్పిన్ కాండేత్తుమ్' చిత్రం పోలీస్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో సాగుతుంది. నటీనటులు అంతా కొత్తవారే. రూ. 10 కోట్ల వ్యయంతో తెరకెక్కి, రూ. 50 కోట్లకు పైబడి వసూళ్లను సాధించింది. కథంతా మర్డర్ మిస్టరీ చుట్టూ తిరుగుతుంది. సినిమా అంతా పోలీస్ ఇన్వెస్టిగేషన్ తప్ప పాటలు, ఫైట్లు, కామెడీ సన్నివేశాలు మచ్చుకూ కనిపించవు. అయినా ప్రేక్షకులు పట్టం కట్టారు. ప్రస్తుతం ఓటీటీ స్ట్రీమింగ్‌లోనూ చక్కని ఆదరణ పొందుతోంది.

కమర్షియల్ సక్సెస్‌తో కొత్త కోణం

మలయాళ చిత్ర పరిశ్రమ సాధిస్తున్న ఈ విజయాల్లో ప్రధాన పాత్ర అక్కడి దర్శకులదే అని చెప్పాలి. వారి సృజనాత్మకతతో సరికొత్త కథలు తెరపైకి వచ్చి, ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. అగ్ర హీరోలు సైతం ప్రయోగశీలురు కావడం, దర్శకులపైన నమ్మకం ఉంచి మేకింగ్‌లో కలుగజేసుకోకుండా ఉండడమూ విజయాలకు కారణం. అందుకే అక్కడి సినిమా ఎల్లలు చెరిపివేసి దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ విజయ దుందుభి మోగిస్తోంది. ఈ ఏడాది మూణ్నెల్లలోనే పలు మలయాళ సినిమాలు భారీ కమర్షియల్ విజయాలను అందుకొని సక్సెస్‌కు సరికొత్త భాష్యం చెబుతున్నాయి. మార్కెట్ పరిధి తక్కువ కావడంతో కొద్ది బడ్జెట్‌తో, ముందస్తు ప్రణాళికతో చాలా తక్కువ రోజుల్లోనే సినిమాను నిర్మించడం పరిపాటి.



సినీ నటుడు వెంకటేశ్ రెండో కుమార్తె హవ్యవాహిని వివాహం శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులు హవ్యవాహిని, డాక్టర్ నిశాంత్‌ను ఆశీర్వదించారు.


మీ నవ్వులకు థియేటర్లు బద్దలవుతాయ్

శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకొన్న చిత్రం 'ఓం భీమ్ బుష్'. శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో వీ సెల్యులాయిడ్ సంస్థ నిర్మిస్తోంది. శుక్రవారం ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు కామెడీ సన్నివేశాలను డీల్ చెయ్యడంలో దర్శకుడు శ్రీహర్ష మరోసారి తన ప్రతిభను చూపించారు. ట్రెజర్ హంట్, హారర్, థ్రిల్లర్, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలు



కలిగిన ట్రైలర్ సినిమా మీద అంచనాలు పెంచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ 'ఈ నెల 22న థియేటర్స్‌కు రండి. మీరు నవ్విన నవ్వులకు థియేటర్లు బద్దలవుతాయ్. మిమ్మల్ని నవ్వించాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా చేశాం. దర్శకుడు శ్రీహర్ష హిలేరియస్‌గా ఈ సినిమా తీశారు' అన్నారు. ట్రైలర్‌లో కంటే సినిమాలో ఎనర్జీ వంద రెట్లు ఎక్కువ ఉంటుంది. ఈ నెల 22న అందరూ మీ గ్యాంగ్స్‌తో రండి. టెన్ టైమ్స్ ఎంటర్‌టైన్ అవుతారు' అని చెప్పారు దర్శకుడు శ్రీహర్ష. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత సునీల్ బలుసు, ప్రియదర్శి, వంశీ తదితరులు పాల్గొన్నారు

అమితాబ్‌కు యాంజియోప్లాస్టీ



బాలీవుడ్ అగ్రనటుడు అమితాబ్ బచ్చన్ అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం ఉదయం ముంబైలోని కోకిలా బెన్ హాస్పిటల్‌లో చేరారు. వైద్యులు ఆయన కాలికి యాంజియోప్లాస్టీ చేశారు. సాయంత్రం అమితాబ్ డిశ్చార్జి అయ్యారు. ఆయన త్వరగా కోలుకోవాలంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షించారు. 'ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటాను' అని బిగ్ బి సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుతం ఆయన 'కల్కి 2898 ఏడీ' సహా పలు చిత్రాల్లో నటిస్తున్నారు.

'అర్జునుడి గీతోపదేశం'

వరలక్ష్మి శరత్‌కుమార్ మెయిన్ లీడ్‌గా, అఖిల్ రాజ్, దివిజ ప్రభాకర్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్న 'అర్జునుడి గీతోపదేశం' చిత్రం శుక్రవారం ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. సతీశ్ గోగాడ దర్శకత్వంలో త్రిలోక్‌నాథ్, ప్రదీప్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ముహూర్తపు షాట్‌కు మల్లా సీతారామరాజు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, కనుమెలి అమ్మిరాజు తొలి క్లాప్ ఇచ్చారు. లక్కంశెట్టి వేణుగోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'ఈ నెల 20 నుంచి అమలాపురంలో తొలి షెడ్యూల్ ప్రారంభిస్తున్నాం. ఆ తర్వాత వైజాగ్, హైదరాబాద్, చెన్నైలో షూటింగ్ చేస్తాం' అని చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: చరణ్ అర్జున్, ఫొటోగ్రఫీ: చైతన్య కందుల, ఎడిటింగ్: అర్జున్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరికృష్ణ.





ఫిల్మ్ మేకర్ కథగా 'భరతనాట్యం'

సూర్య తేజ ఏలే, మీనాక్షి గోస్వామి నటిస్తున్న చిత్రం 'భరతనాట్యం'. 'దొరసాని' ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు, టెంపర్ వంశీ కీలక పాత్రలు పోషించారు. పాయల్ సరాఫ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ మూవీ నుంచి 'చేశావు ఏదో మాయ' అనే సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. అలాగే, ఏప్రిల్ 5న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఓ ఔత్సాహిక ఫిల్మ్‌మేకర్ జీవితంలో ఎదుర్కొనే సమస్యలను ఇందులో చూపించనున్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: రవితేజ గిరిజాల, డీఓపీ: వెంకట్ ఆర్ శాకమూరి, సంగీతం: వివేక్ సాగర్, ఆర్ట్: సురేశ్ భీమగాని, పబ్లిసిటీ డిజైనర్: ధని ఏలే

స్పోటిఫై నుంచి మ్యూజిక్ వీడియోలు





స్పోటిఫై మ్యూజిక్ వీడియోలను అధికారికంగా సపోర్ట్ చేస్తోంది. ఇప్పటికిది బేటా ఫీచర్‌గా స్పోటిపై పేర్కొంది. ప్రస్తుతానికి 11 దేశాల్లో మాత్రమే లభ్యమవుతుంది. ఇందులో ఇండియా లేదు. ఈడీ షీరన్, ఐస్ స్పైస్, అలూనా, అసోకే కు ప్రస్తుతానికి మద్దతు ఇస్తోంది. రాబోయే రోజుల్లో వేలకొద్దీ పాటలను కలుపుకోనుంది. ఈ సదుపాయం లభించాలంటే సాంగ్ టైటిల్‌పై 'స్విచ్ టు వీడియో ఐకాన్' కనిపించాలి. దాన్ని టాపింగ్ చేస్తే సాంగ్ రీస్టార్ట్ అవుతుంది. మ్యూజిక్ వీడియో ఫుల్‌స్క్రీన్ కోసం ఐఓఎస్, ఆండ్రాయిడ్ డివైజ్‌లపై రొటేట్ చేయవచ్చు. మళ్లీ మామూలుగా కావడానికి కూడా స్విచ్ టు ఆడియో పైనే టాప్ చేయాలి. డెస్క్‌టాప్, టీవీ డివైజుల్లోనూ అందుబాటులో ఉంటుంది. అయితే డివైజ్ ఏదైనా సరే, ప్రీమియమ్ చందాదారులకు మాత్రమే వీక్షించగలరు.

వాట్సాప్‌లో చాట్ ఫిల్టర్స్

వాట్సాప్ - చాట్ ఫిల్టర్స్‌పై పనిచేస్తోందని సమాచారం. దీనిపై గత ఏడాది వేసవి తిరిగి సెప్టెంబర్‌లో పని చేసినప్పటికీ పురోగతి లేదు. ప్రస్తుతం మళ్ళీ దీనిపై వాట్సాప్ దృష్టిసారించిందని 'డబ్ల్యుబేటాఇన్ఫో' తెలిపింది.



బేటా టెస్టర్లకు ప్రస్తుతం దీన్ని విడుదల చేస్తున్నట్టు కూడా పేర్కొంది. అలాగే ఆ నివేదికలో బైటపెట్టిన స్క్రీన్‌షాట్ ప్రకారం వాట్సాప్‌లో కాన్వర్సేషన్ లిస్టులో టాప్‌లో చాట్ ఫిల్టర్స్ ఉన్నాయి. చదవని సంభాషణల కోసం ఒకటి, గ్రూప్ చాట్స్ లిస్టింగ్స్ కోసం మరొకటి చాట్ పిల్టర్లు ఉండనున్నాయి. ఇంతకుమునుపు పర్సనల్, బిజినెస్ చాట్స్ కోసం ఫిల్టర్లను పెట్టి ఒక ప్రయోగం చేసింది. ప్రస్తుతం వాటిని పక్కన పెట్టేసింది. సంభాషణల నిర్వహణ, చాంతాడు జాబితా నుంచి ప్రత్యేకించిన చాట్స్‌ను కనుగొనడం వంటి పనులకు ఈ ఫిల్టర్లు ఉపయోగపడతాయి. మేనేజింగ్ కమ్యూనికేషన్స్ విషయానికి వస్తే వాట్సాప్ ప్రత్యేకంగా చాట్స్ పిన్ చేయడం, ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్టెడ్ కాన్వర్సేషన్స్ ఇండికేట్ చేయడానికి మరొకటి ఫీచర్లపై కూడా వాట్సాప్ పనిచేస్తోంది.

స్లాక్ నుంచి జీఐఎఫ్ ఫైండర్



వ్యాపారాలు, టీమ్స్ కోసం ఉద్దేశించి కమ్యూనికేషన్ టూల్స్‌గా స్లాక్ ప్రసిద్ధి. టీమ్ పరిధిలో ఈమెయిల్, ఫోన్ కాల్స్‌కు స్వస్తిపలికేలా చేసింది. ఇప్పుడు ఇదే కమ్యూనికేషన్ టూల్ తాజాగా జీఐఎఫ్ ఫీచర్‌ను కలిపింది. టీమ్ సభ్యుల మధ్య ఫన్ కోసం దీన్ని క్రియేట్ చేసింది. రోజువారీ మెసేజింగ్‌లో జీఐఎఫ్‌కు ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. జీఐఎఫ్‌ని ఇంటిగ్రేట్ చేసినట్టు స్లాక్ ప్రత్యేకించి ఎక్స్‌లో పోస్టు చేసింది. దీంతో పర్ఫెక్ట్ జీఐఎఫ్‌ను యూజర్లు సెలెక్ట్ చేసుకోగలుగుతారు. కొత్త ఫీచర్ కాస్తా ఇప్పుడు గూగుల్‌కు చెందిన జీఐఎఫ్ సెర్చ్ ఇంజిన్‌గా మారింది. ఈ ఫీచర్ సహాయంతో వేలాది జీఐఎఫ్‌లు యూజర్లకు అందుబాటులోకి వచ్చాయి. స్లాక్‌పై జీఐఎఫ్‌ల కోసం అవసరమైన చాట్‌ను ఓపెన్ చేయాలి. తదుపరి ఎమోజీ ఐకాన్‌పై క్లిక్ చేయాలి. అక్కడ జీఐఎఫ్ ట్యాబ్ కనిపిస్తుంది. పాపప్ అయిన వాటి నుంచి ఎంచుకుని జతచేసుకోవాలి. అపై షేర్ చేసుకోవాలి.

వచ్చే నెలలో మైక్రోసాఫ్ట్ కోపైలెట్ సెక్యూరిటీ



మైక్రోసాఫ్ట్ కోపైలెట్ సెక్యూరిటీ మొత్తానికి వచ్చే నెలలో విడుదల కానుంది. ఈ విషయాన్ని మైక్రోసాఫ్ట్ ఒక బ్లాగ్ పోస్టులో వెల్లడించింది. ఏఐ సైబర్ సెక్యూరిటీ సెంట్రిక్ చాట్‌బోట్ ఇది. గత ఏడాది మార్చిలోనే దీనిని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. సరిగ్గా ఏడాది తరవాత వాస్తవరూపం ధరిస్తోంది. భద్రతకు సంబంధించి సందేహాల నివృత్తికి తోడు బెదిరింపులపై దర్యాప్తు, విశ్లేషణలను కూడా ఇది చేపడుతుంది. పాతిక వరకు భాషలను సపోర్ట్ చేస్తుంది. థ్రెట్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి డేటా పెద్ద ఎత్తున దీని వద్ద పోగుపడి ఉంది. 78 ట్రిలియన్ల మేర సెక్యూరిటీ సిగ్నల్స్‌ను ప్రతి రోజూ ప్రాసెస్ చేస్తోంది. దీనికి తోడు లాంగ్వేజ్ మోడల్స్‌ను కూడా అవసరానికి తగ్గట్టు రూపొందించగలుగుతోంది. ఈ చాట్‌బోట్ రెండు వెర్షన్స్‌లో లభ్యమవుతుంది. అందులో మొదటిది వివిధ సంస్థల్లో అమలులో ఉన్న సెక్యూరిటీ సిస్టమ్‌కు అనుగుణ్యమైనది. మరొకటి అక్కడి వ్యక్తులకు సహాయపడేది కాగా ఈ సర్వీసును గంటకు నాలుగు డాలర్లు చొప్పున నెలవారి బిల్లింగ్‌కు మాట్లాడుకోవాల్సి ఉంటుంది.

ఆండ్రాయిడ్ యూజర్లకు కాల్ టు వీడియో ఫీచర్



ఆండ్రాయిడ్ యూజర్లు ఇకపై రెగ్యులర్ వాయిస్ కాల్స్‌ను వీడియో కాల్స్‌గా మార్చుకునే సౌలభ్యాన్ని పొందనున్నారు. ప్రస్తుతం ఇదే పనిపై గూగుల్ ఉందని, సదరు ఫీచర్ టెస్టింగ్‌లో ఉందని తెలిసింది. ఇందుకోసం ప్రత్యేకించి బటన్ సహాయంతో పెద్దగా ఇబ్బంది పడకుండానే వాయిస్ నుంచి వీడియో కాల్‌కు మారవచ్చు. ఐఫోన్‌లో ఫేస్‌టైమ్ అనుభవం మాదిరిగా ఉంటుంది. ఆండ్రాయిడ్ 14పై రన్ అవుతున్న కొన్ని పిక్సెల్ ఫోన్లకు ఈ ఫీచర్‌ను మొదట అందుబాటులోకి తేనున్నారు. తదుపరి క్రమక్రమంగా దీన్ని విస్తరించనున్నారు. ఈ ఫీచర్‌తోనే ఆండ్రాయిడ్ యూజర్లు ఏకంగా ఐఫోన్ యూజర్లతో వీడియోకాల్స్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే గూగుల్ మీట్ యాప్ ఆండ్రాయిడ్ డివైజ్‌లో ఉండాలి. నేటివ్ యాప్ పరిధిలో మీట్ యాప్‌తో ఇంటిగ్రేట్ అయి సులువుగా పని అవుతుంది. మీట్ యాప్ లేకుంటే దానిని డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రాంప్ట్ అందుతుంది. ఐఫోన్ మాదిరిగా కాకుండా ఆండ్రాయిడ్ డివైజుల్లో ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. మూడో పార్టీ యాప్‌లను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.

గమ్మా యాప్ : ఏఐ టూల్స్

గమ్మా యాప్ - ప్రజంటేషన్స్ నుంచి వెబ్ పేజీల క్రియేషన్ వరకు రూపకల్పనకుగాను ఏఐ టూల్స్‌ను జతచేసింది. ముఖ్యంగా పనిచేసే చోట ప్రజంటేషన్స్, డాక్యుమెంట్స్ రూపకల్పన సర్వసాధారణం. వీటి కోసం ఉద్యోగులు చాలా పెద్ద ఎత్తున శ్రమపడాల్సి ఉంటుంది కూడా. అయితే గమ్మా యాప్ తాజాగా కలిపిన ఏఐ టూల్స్ సహకారంతో చాలా వేగంగా ఈ పనులను చక్కబెట్టవచ్చు. ఈ టూల్స్ సహాయంతో డాక్యుమెంట్స్ తదితరాల రూపకల్పన చిటికెలో పూర్తవుతుంది. పేరు సూచిస్తే చాలు, పనిని సదరు టూల్స్ పూర్తి చేస్తాయి.




కంటెంట్ రైటింగ్‌తో మొదలుపెట్టి రిఫైనింగ్ వరకు పనులన్నీ చకచకా జరుగుతాయి. ఇందుకోసం...

- గమ్మాకు చెందిన ఏఐ జనరేటర్ - లేఔట్స్ డిజైన్, డిజైన్స్, యూజర్ ప్రాంప్టర్, డాక్యుమెంట్స్, వెబ్ పేజీల తయారీలో సహాయపడుతుంది.
- ఫార్మేటింగ్, స్టయిలింగ్, పొజిషనింగ్ తదితర విషయాల్లో యూజర్ ఆందోళన చెందాల్సిన పని ఉండదు. సింగిల్ క్లిక్‌తో ప్రొఫెషనల్ లుక్‌తో ప్రజంటేషన్‌ను రూపొందిస్తుంది.
- లైవ్ ప్రజంట్ మోడ్‌లో గమ్మా వస్తుంది. యూజర్లు ఈ ప్రజంటేషన్లను షేర్ చేసుకోవచ్చు.
- టెక్స్ట్ సమ్మరైజింగ్, రీరైటింగ్, ఎస్‌ఈఓ, ఏఐ ఇమేజ్ సెర్చ్ సహా పలు పనులను గమ్మా నిర్వర్తిస్తుంది.
- జీఐఎఫ్‌లు, వీడియోలు, వెబ్‌సైట్స్, చార్టులు కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

ఉచితంగా కొన్నిఫీచర్లు మాత్రమే యూజర్లకు అందుబాటులో ఉంటాయి. నెలకు పది డాలర్లు చెల్లిస్తే ఈ యాప్‌నకు చెందిన అడ్వాన్స్‌డ్ ఫీచర్లను ఉపయోగించుకోవచ్చు.




గూగుల్ మెసేజెస్‌కు ఆర్‌సీఎస్ కస్టమైజేషన్



గూగుల్ మెసేజెస్ - కొత్త రంగులు, థీమ్స్‌తో ఆర్‌సీఎస్ కస్టమైజేషన్‌ను తీసుకువచ్చింది. రిచ్ కమ్యూనికేషన్ సర్వీసెస్‌గా దీన్ని పలువురు ఉపయోగిస్తుండటం తెలిసిందే. ప్రస్తుత ఫీచర్ జోడింపుతో యూజర్లకు ఇక పర్సనలైజేషన్‌కు అవకాశం ఉంటుంది. ఈ అనుభవం ఆండ్రాయిడ్‌లో లభిస్తుంది. గత నవంబర్ నుంచి దీనిపై పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఇది బేటా టెస్టర్లకు అందుబాటులోకి వస్తోంది. '9టుఫైవ్‌గూగుల్' ప్రకారం యూజర్లు తమ ఆర్‌సీఎస్ చాట్‌లో కస్టమ్ బబుల్స్ రంగులో నేపథ్యం పొందవచ్చు. చేంజ్ కలర్స్ ఆప్షన్స్ ఉంటుంది. చాట్ ఇంటర్‌ఫేస్‌కు థీమ్‌ను ఎంపిక చేసుకోవచ్చు. బ్లూ, గ్రీన్ సహా తొమ్మిది థీమ్ ఆప్షన్స్ ఉన్నాయి. ఈ మార్పుతో ఆర్‌సీఎస్ చాట్ యావత్తు కొత్తగా కనిపిస్తుంది. దీని కోసం మూడుచుక్కలపై టాప్ చేయాలి. చేంజ్ కలర్స్ దగ్గరకు వెళ్ళి తొమ్మిది డిఫరెంట్ కలర్ ఆప్షన్స్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. ఇలా ఒకసారి ఆర్‌సీఎస్ చాట్ రంగు మార్చుకుంటే, ఆ మార్పు చాట్ ఇంటర్‌ఫేస్‌లోనూ కనిపిస్తుంది. 'యూ చేంజ్డ్ ద థీమ్' అని మెసేజ్ వస్తుంది.

థీమ్‌ను వేరే రంగులోకి మార్చాలని అనుకుంటే ఇంటర్‌ఫేస్ ఒక లింక్‌ను కూడా చూపుతుంది. అలా ఈ ఫీచర్ ప్రస్తుతానికి టెస్టింగ్ దశలో ఉందని సమాచారం.

3డీ వీడియో గేమ్స్‌కు 'సైమా'



గూగుల్ డీప్‌మైండ్ ప్రత్యేకించి 3డీ వీడియో గేమ్స్ కోసం విలక్షణ ఏఐ మోడల్‌ను పరిచయం చేసింది. స్కేలబుల్ ఇన్‌స్ట్రక్టబుల్ మల్టీవరల్డ్ ఏజెంట్(ఎస్‌ఐఎంఏ - సైమా)అని ఈ ఏఐ మోడల్‌ని అంటారు. వేర్వేరు గేమింగ్ వాతావరణాల్లో టాస్కలను నెరవేర్చే పనిని తెలుసుకుంటోంది. ఇంకా పరిశోధన స్థాయిలోనే ఉంది. ఒకసారి ఇది పక్కాగా రూపొందితే ఆన్‌లైన్ నుంచి రియల్ వరల్డ్ వరకు ఉపయోగించుకోవచ్చని గూగుల్ పేర్కొనడం విశేషం. లెర్నింగ్ ఎన్విరాన్‌మెంట్‌ను క్రియేట్ చేసేందుకు ఎయిట్ గేమ్ స్టూడియోతో గూగుల్ డీప్‌మైండ్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. సైమాని తొమ్మిది వేర్వేరు గేమ్స్ కోసం శిక్షణ ఇప్పించింది. హెలోగేమ్స్, టియర్‌డౌన్, గోట్ సిమ్యులేటర్ 3 వంటివి ఈ గేమ్స్‌లో ఉన్నాయి. ఇందులో ప్రతి గేమ్ వేర్వేరు ఆబ్జెక్టులు, మెనూతో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుంది. అలాగే నాలుగు వేర్వేరు రీసెర్చ్ పరిస్థితులను కూడా కంపెనీ కల్పించింది. తద్వారా కన్‌స్ట్రక్షన్ ల్యాబ్‌ను నిర్మించింది. ఇందులోనే స్కల్ప్చర్స్ నుంచి అన్నీ రూపొందుతాయి. సైమా ఇప్పటికి 600 వరకు బేసిక్ స్కిల్స్‌ను నేర్చుకుంది. మొత్తమ్మీద మనుషుల ఆదేశాల మేరకు 3డీ వీడియో గేమింగ్‌కు సాధ్యమయ్యేందుకు చురుకుగా వ్యవహారాలు సాగుతున్నాయి.

టెంపరేచర్‌పై పేటెంట్!

యాపిల్ - టెంపరేచర్ మెజర్‌మెంట్‌పై పేటెంట్‌కు దరఖాస్తు చేసినట్టు సమాచారం. యాపిల్ వాచీలో ప్రధానంగా డివైజ్ అలాగే పరిసరాల్లోని ఉష్ణోగ్రతలో ఉండే హెచ్చుతగ్గులను సమన్వయం చేయడం ఇందులోని ఉద్దేశం. దీనికి పేటెంట్ లభిస్తే మామ్మూలు థర్మామీటర్లకు మూడినట్లేనని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ ఉత్పత్తిదారులు బ్లడ్ ఆక్సిజన్ మానిటరింగ్ ఫీచర్‌ని తమ స్మార్ట్ వాచీల్లో తీసేసిన నేపథ్యంలో ఈ పెటెంట్ చర్చనీయాంశమైంది. యాపిల్ లేటెస్ట్ వాచీల్లో ఇప్పటికే బాడీ టెంపరేచర్ సెన్సర్ ఉన్న విషయం తెలిసిందే. ఈ నెల 7న తాజా పేటెంట్ కోసం యాపిల్ దరఖాస్తు చేసినట్టు తెలిసింది. బాడీ టెంపరేచర్ లెక్కింపులో ఇది నాన్ ఇన్వేజివ్ మెథడ్‌ను ఉపయోగిస్తుంది. ప్రస్తుతం ఉన్న వాచీలు శరీర ఉష్ణోగ్రతలను మాత్రమే తీసుకుంటున్నాయి. నిజానికి హెచ్చుతగ్గులు డివైజ్ అదే విధంగా పరిసరాలను బట్టి ఉంటాయి. పేటెంట్ తీసుకోనున్న విధానంలో డివైజ్‌లోని రెండు లొకేషన్స్‌కు ఉన్న తేడాని కూడా లెక్కిస్తారు. ఇక్కడ హీట్ ఫ్లక్స్ అంటే ఒక యూనిట్ ఏరియాలో - ఒక యూనిట్ టైమ్ లేదా సర్ఫేస్ నుంచి బదిలీ అయ్యే హీట్ అర్థం. మనిషి చర్మంలోని హీట్ ఫ్లక్స్ ఆధారంగా కరెక్షన్ ఫ్యాక్టర్‌ని లెక్కిస్తుంది. ఉపరితల వేడిని లెక్కించేందుకు ఒకటి లేదా అంతకుమించి అల్గోరిథమ్స్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది. సర్ఫేస్ టెంపరేచరని ఉపయోగిస్తామని పేటెంట్‌లో పేర్కొన్నారు. అలాగే పెటెంట్ అయిన వాచీలో మందంగా ఉండే థెర్మోపైల్ ఫిల్మ్ రెండు జంక్షన్లను కలిపి ఉంచుతుంది. మొత్తమ్మీద యావత్తు ప్రక్రియ ఇంకా కాన్సెప్ట్ దశలోనే ఉంది. అన్నీ పూర్తి చేసుకుని ఉనికిలోకి వస్తుందా లేదా అన్నది ప్రశ్నార్థకం. పేటెంట్‌కు దరఖాస్తు చేసినంతమాత్రాన అది ఆమోదం పొంది, మార్కెట్లోకి వస్తుందని చెప్పలేమని కూడా అంటున్నారు.



గూగుల్ పిక్సెల్ 9 సిరీస్‌లో 'అడాప్టివ్ టచ్'



గూగుల్ తన పిక్సెల్ 9 సిరీస్‌లో 'అడాప్టివ్ టచ్' ఫీచర్‌ను విడుదల చేసే పనిలో ఉన్నట్టు 'ఆండ్రాయిడ్ అథారిటీ' పేర్కొంది. ఈ ఫీచర్‌తో ఫోన్ స్క్రీన్‌ను ఆటోమేటిక్‌గా మోడిఫై చేసుకోవచ్చు. దీని కోసం సెట్టింగ్స్‌లోకి వెళ్ళి డిస్‌ప్లేని టాప్ చేయాలి. టచ్ సెన్సిటివిటీని ఎంచుకోవాలి. ఇప్పటివరకు పర్యావరణ శక్తుల ప్రభావంతో ఆటోమేటిక్‌గా అడాప్టివ్ టచ్ కలుగుతుందన్న విషయాన్ని గుర్తించలేదు. వన్‌ప్లస్ 12కి చెందిన అక్వా టచ్ మాదిరిగా ఈ ఫీచర్ ఉంటుందని భావిస్తున్నారు. ఫోన్ వేడెక్కినప్పుడు ఈ ఆక్వా టచ్ ఫీచర్ దాని టచ్ సెన్సిటివిటీని అడ్జస్ట్ చేస్తుంది. ఈ ఫీచర్ పిక్సెల్ 9 సిరీస్‌కే పరిమితమా, మిగిలిన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లకు వస్తుందా అన్నది మాత్రం తెలియరాలేదు. మూడు నెలలకు ఒకసారి పిక్సెల్ ఫీచర్ డ్రాప్ అప్‌గ్రేడ్ ఉంటుంది. అయితే కావాలనే పాత పిక్సెల్స్‌ను గూగుల్ విడిచిపెడుతోంది.

SONY

పీఎస్5 సిస్టమ్‌కు సాఫ్ట్‌వేర్ అప్డేట్



సోనీ - ప్లేస్టేషన్(పీఎస్) 5కి అప్డేట్‌తో ఆడియోపరంగా డ్యూయల్‌సెన్స్ కంట్రోలర్‌ను మెరుగుపర్చింది. దాంతో మరికొన్నింటిని కూడా జతచేసింది. కాన్సోల్‌పై టర్న్ అయినప్పుడు యూజర్లకు ఈ అప్డేట్‌కు సంబంధించిన నోటిఫికేషన్ కనిపిస్తుంది. ఈ అప్డేట్‌తో డ్యూయల్‌సెన్స్‌పై స్పీకర్లు, డ్యూయల్‌సెన్స్ ఎడ్జ్ బిగ్గరగా మారుతాయి. వాయిస్ చాట్ ఆడియో, గేమ్ శబ్దాల్లో స్పష్టత ఉంటుంది. తెరవెనుక శబ్దాలను తొక్కిపెడుతుంది. కంట్రోలర్ ఇండికేటర్లలో బ్రైట్‌నెస్ అడ్జస్ట్‌మెంట్‌కు కూడా వీలుంటుంది. సరిగ్గా అదే ఫీచర్‌ని పవర్ ఇండికేటర్‌కు కూడా వస్తుంది. కన్సోల్‌పై రెండు వెర్టికల్ ఇండికేటర్స్ ఉంటాయి. ఇవి పీఎస్5 పరిస్థితిని తెలియజేస్తాయి. పార్టీస్, షేర్‌స్క్రీన్, ఎమోజీ రియాక్షన్లకు కూడా సరికొత్త ఫీచర్లు రాబోతున్నాయి. ఇప్పుడు వచ్చిన అప్డేట్ 15.1 ఎమోజీ సపోర్ట్, సిస్టమ్ సాఫ్ట్‌వేర్ పర్ఫార్మెన్స్ స్టెబిలిటీని సైతం తీసుకొచ్చింది.

ఎంజేపీఏపీబీసీఆర్‌జేసీ సెట్ నోటిఫికేషన్

విజయవాడలోని మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (ఎంజేపీఏపీబీసీ డబ్ల్యూఆర్‌ఈఐఎస్)- బీసీ ఆర్‌జేసీ సెట్ 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా రాష్ట్రంలోని బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 18 ఇంగ్లీష్ మీడియం కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. బాలురకు, బాలికలకు విడివిడిగా కాలేజీలు ఉన్నాయి. మొత్తం 2600 సీట్లు ఉండగా వీటిలో 1300 సీట్లను బాలికలకు ప్రత్యేకించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లు ఎంచుకోవచ్చు. ఎంపీసీ, బైపీసీ అభ్యర్థులకు ఐఐటీ జేఈఈ/నీట్ పరీక్షలకు సంబంధించి కోచింగ్ సౌకర్యం కల్పిస్తారు. 75 శాతం సీట్లను బీసీ గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉన్నవారికి కేటాయించారు. మిగిలిన 25 శాతం సీట్లను సాంఘిక సంక్షేమ/గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదివినవారికి, సంబంధిత హాస్టళ్లలో ఉన్నవారికి, జడ్పీ స్కూళ్లు/ప్రైవేట్ పాఠశాలల్లో చదివినవారికి నిర్దేశించారు.

బాలుర కళాశాలలు-సీట్లు: సింహాచలం(విశాఖపట్నం), మోపిదేవి(కృష్ణా), నిజాంపట్నం(గుంటూరు), కోట(ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు), దొరవారిసత్రం(ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు), లేపాక్షి(అనంతపురం), గుండుమల(అనంతపురం) కళాశాలల్లో ఒక్కోదానిలో ఎంపీసీ 60, బైపీసీ 40, సీఈసీ 40 సీట్లు ఉన్నాయి. కోట(ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు), దొరవారిసత్రం(ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు), లేపాక్షి(అనంతపురం), గుండుమల(అనంతపురం) కళాశాలల్లో ఒక్కోదానిలో ఎంఈసీ 40 సీట్లు ఉన్నాయి. సోడమ్ (చిత్తూరు), బేతంచర్ల (కర్నూలు) కళాశాలల్లో ఒక్కోదానిలో ఎంపీసీ 40, బైపీసీ 40 సీట్లు ఉన్నాయి.

బాలికల కళాశాలలు-సీట్లు: నెల్లిమర్ల(విజయనగరం), తానాం(విశాఖపట్నం), నందలూరు(వైఎస్సార్ కడప), అరెకల్(కర్నూలు), నెరవాడ(కర్నూలు), గుడిబండ (అనంతపురం), టేకులోడు(అనంతపురం) కళాశాలల్లో ఒక్కోదానిలో ఎంపీసీ 60, బైపీసీ 40, సీఈసీ 40 సీట్లు ఉన్నాయి. నెల్లిమర్ల(విజయనగరం), తానాం(విశాఖపట్నం), అరెకల్(కర్నూలు), టేకులోడు(అనంతపురం) కళాశాలల్లో ఒక్కోదానిలో ఎంఈసీ 40 సీట్లు ఉన్నాయి. ఆముదాలవలస(శ్రీకాకుళం), డోన్(కర్నూలు) కళాశాలల్లో ఒక్కోదానిలో ఎంపీసీ 40 సీట్లు, బైపీసీ 40 సీట్లు ఉన్నాయి.



ఎంజేపీ ఏపీ బీసీ ఆర్‌జేసీ సెట్ వివరాలు: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. అన్నీ మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలే ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన పదోతరగతి సిలబస్ ఆధారంగా ప్రశ్నలు అడుగుతారు. ఎంపీసీ/బైపీసీ గ్రూప్‌లో చేరేవారికి జనరల్ ఇంగ్లీష్ నుంచి 20, మేథమెటిక్స్/బయాలజీ నుంచి 50, ఫిజికల్ సైన్స్ నుంచి 30 ప్రశ్నలు ఇస్తారు. ఎంఈసీ/సీఈసీ గ్రూప్‌లో చేరేవారికి జనరల్ ఇంగ్లీష్ నుంచి 20, మేథమెటిక్స్ నుంచి 30, సోషల్ స్టడీస్ నుంచి 50 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం మార్కులు 100. విద్యార్థులు సమాధానాలను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో ఓఎంఆర్ పత్రం మీద గుర్తించాలి. పెన్సిల్ ఉపయోగించకూడదు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే పావు మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం రెండున్నర గంటలు. ప్రశ్నపత్రం ఆంగ్ల మాధ్యమంలో ఉంటుంది.

ఐఐటీ/నీట్ కోచింగ్ సెంటర్లు

- **బాలురకు:** సింహాచలం కోచింగ్ సెంటర్‌లో ఐఐటీ 60, నీట్ 40 సీట్లు; దొరవారి సత్రంలో ఐఐటీ 60 సీట్లు ఉన్నాయి.
- **బాలికలకు:** నెల్లిమర్ల కోచింగ్ సెంటర్‌లో ఐఐటీ 60, నీట్ 40 సీట్లు; నందలూరు సెంటర్‌లో ఐఐటీ 60 సీట్లు; టేకులోడు సెంటర్‌లో నీట్ 40 సీట్లు; తానాం సెంటర్‌లో ఐఐటీ 60, నీట్ 40 సీట్లు ఉన్నాయి.

అర్హత: ప్రస్తుతం పదోతరగతి పరీక్షలు రాసేవారు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలుగు మీడియంలో చదివినవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల వయసు 2024 ఆగస్టు 31 నాటికి 17 ఏళ్లు మించకూడదు. కుటుంబ వార్షికాదాయం రూ.1,00,000లోపు ఉండాలి.

- **దరఖాస్తు ఫీజు:** రూ.250
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
- **ఎంజేపీ ఏపీ బీసీ ఆర్‌జేసీ సెట్ 2024 తేదీ:** ఏప్రిల్ 13
- **వెబ్‌సైట్:** mjpapbcwreis.apcfss.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(సెంట్రల్ యూనివర్సిటీ)- ఎంబీఏ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 40 సీట్లు ఉన్నాయి. ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి కనీసం 55 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలి.

ముఖ్య సమాచారం

- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.600; ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.550; ఓబీసీ అభ్యర్థులకు రూ.400; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.275
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 1
- **హాల్ టికెట్స్ డౌన్‌లోడింగ్:** మే 6 నుంచి
- **ఎంట్రెన్స్ ఎగ్జామ్ తేదీ:** మే 12
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **ఇంటర్వ్యూకి ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** మే 16న
- **పర్సనల్ ఇంటర్వ్యూలు:** మే 26
- **ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** మే 29
- **అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ:** జూన్ 20
- **తరగతులు ప్రారంభం:** జూలై మొదటి వారంలో
- **వెబ్‌సైట్:** acad.uohyd.ac.in

ఏపీ మోడల్ స్కూల్స్‌లో ఆరోతరగతి ప్రవేశాలు

అమరావతిలోని స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం- ఏపీ మోడల్ స్కూల్స్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 164 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రవేశ పరీక్ష అయిదోతరగతి స్థాయిలో ఉంటుంది. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే ఇస్తారు. తెలుగు/ఇంగ్లీష్ మాధ్యమంలో పరీక్ష రాయవచ్చు. పరీక్ష సమయం రెండు గంటలు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలంటే జనరల్, బీసీ విద్యార్థులకు 35 మార్కులు; ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 30 మార్కులు రావాలి. ఈ స్కూళ్లలో బోధన ఉచితం. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుంది. సీబీఎస్ఈ సిలబస్‌ను అనుసరిస్తారు.

అర్హత: ప్రభుత్వ/గుర్తింపు పొందిన పాఠశాలలో నాలుగు, అయిదు తరగతులు చదివి ఉండాలి. జనరల్, బీసీ విద్యార్థులు 2012 సెప్టెంబరు 1 నుంచి 2014 ఆగస్టు 31 మధ్య, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 2010 సెప్టెంబరు 1 నుంచి 2014 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.150; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.75
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
- **ప్రవేశ పరీక్ష తేదీ:** ఏప్రిల్ 21
- **విద్యార్థుల మెరిట్ లిస్ట్ విడుదల:** ఏప్రిల్ 27
- **ఎంపికైన విద్యార్థుల లిస్ట్ విడుదల:** ఏప్రిల్ 29
- **సర్టిఫికెట్ల వెరిఫికేషన్, కౌన్సెలింగ్:** ఏప్రిల్ 30
- **తరగతులు ప్రారంభం:** జూన్ 12 నుంచి
- **వెబ్‌సైట్:** https://apms.apcfss.in

లక్ష్మీపత్ యూనివర్సిటీలో డిజైన్ ప్రోగ్రామ్‌లు

జైపూర్‌లోని జేకే లక్ష్మీపత్ యూనివర్సిటీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్-బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి రెండో రౌండ్ దరఖాస్తులు కోరుతోంది. డిజైన్ ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(బీ డిజైన్)

- ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. ఇందులో ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, ఇంటరాక్షన్ డిజైన్, ఇంటర్ డిసిప్లినరీ డిజైన్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి.
- **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో పదోతరగతి, ఇంటర్/తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 55 శాతం మార్కులు చాలు. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

మాస్టర్ ఆఫ్ డిజైన్(ఎం డిజైన్): ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో ప్రొడక్ట్ డిజైన్, ఇంటరాక్షన్ డిజైన్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి.

- **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో ఏదేని బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రస్తుతం చివరి ఏడాది పరీక్షలకు సన్నద్ధమౌతున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

జేకే డిజైన్ ఎంట్రెన్స్ టెస్ట్

- ఇందులో లాజికల్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్, విజువల్ సెన్సిబిలిటీస్ అంశాలనుంచి మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం గంటన్నర. ఈ పరీక్షలో అర్హత సాధించినవారిని మెరిట్ ప్రకారం షార్ట్‌లిస్ట్ చేసి పోర్ట్ ఫోలియో రౌండ్, పర్సనల్ ఇంటర్వ్యూలకు పిలుస్తారు. సంస్థ నిర్ణయం మేరకు అడ్మిషన్స్ ఇస్తారు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 1
- **డిజైన్ ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** ఏప్రిల్ 4
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, అనంతపురం
- **ఫలితాలు విడుదల:** ఏప్రిల్ 8
- **పోర్ట్‌ఫోలియో రౌండ్:** ఏప్రిల్ 15
- **అభ్యర్థుల సెలెక్షన్స్:** ఏప్రిల్ 17
- **రిజిస్ట్రేషన్స్:** జూలై 8
- **తరగతులు ప్రారంభం:** జూలై 29 నుంచి
- **వెబ్‌సైట్:** www.jklu.edu.in/

ఆతిథ్యమే కెరీర్
(బీఎస్సీ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్)



ఆసక్తి ఉంటే తీసుకోదగ్గ కెరీర్ ఆప్షన్స్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ ఒకటి. అందుకు పునాదిగా అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో మన దేశంలో అందిస్తున్న కోర్సు బీఎస్సీ (హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్). ఇంటర్‌లో ఏ గ్రూప్ తీసుకున్నా ఈ కోర్సు చేసేందుకు అర్హులే. దీనిని అందిస్తున్న పలు ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చేరేందుకు ఉద్దేశించిన టెస్ట్ జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్. అందుకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో.....

హోటల్ మేనేజ్‌మెంట్ చాలాకాలంగా ఉత్తరాది వారి ఎంచుకునే కోర్సుగానే ఉంది. దాదాపుగా దశాబ్ద కాలం నుంచి దక్షిణాదికీ విస్తరిస్తోంది. ఆరంభంలో ఇది రిసెప్షన్ అండ్ బుక్ కీపింగ్ మాత్రమే. వసతి, తిండి, రూమ్ వ్యవహారాలు మాత్రమే చదువులో భాగం. తరవాతి రోజుల్లో పలు విభాగాల అధ్యయనం అవసరమైంది. అందుకు అనుగుణంగానే కోర్సును కూడా ఉన్నతీకరించారు. అందరికీ పరిచయం ఉన్న వ్యవహారం వంట. దీన్నే ఫుడ్ ప్రొడక్షన్‌గా అందిస్తున్నారు. రెండోది ఫ్రంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్. హోటల్‌లోని రూమ్స్ మొదలుకుని వాటి నిర్వహణ వంటివన్నీ ఇందులోకి వస్తాయి. కస్టమర్ రిలేషన్స్ ప్రధాన అంశం. అలాగే సేల్స్ అండ్ మార్కెటింగ్ కూడా స్టడీ అంశమే. నగరంలో జరగబోయే వివిధ సదస్సులు, సమావేశాలు అలాగే వాటికి రాబోయే అతిథులు, వారిలో రకాలు, వారి అవసరాలు, కావాల్సిన రూమ్‌లు తదితరాలను ఇందులో అధ్యయనం చేస్తారు. ఒక రకంగా ఇది బిజినెస్‌ను పెంచుకునే వ్యవహారం. అప్పుడే హోటల్‌కు వచ్చిన అతిథులను ఆహ్వానించడంతో మొదలుపెట్టి, వారికి రూమ్ చూపించే వరకు ఉండేవన్నీ లాబీ మేనేజ్‌మెంట్‌లో భాగం. కస్టమర్ రిలేషన్స్ మేనేజ్‌మెంట్, బిల్లింగ్, అకౌంటింగ్ కూడా ఉంటాయి. ఇప్పటి హోటల్స్ లేదంటే ఆతిథ్య రంగానికి అవసరమైన విధంగా మూడేళ్ల కోర్సులో టీచింగ్, ప్రాక్టికల్స్ ఉంటాయి. కోర్సు అనంతరం విద్యార్థులు తమకు నచ్చిన ఫీల్డ్‌ను ఎంచుకుంటారు.

ఎవర్ డిమాండ్

వైన్ హోటల్స్ పెరుగుతున్న నేపథ్యంలో ఎప్పుడూ లక్షకు మించి సిబ్బందికి డిమాండ్ ఉంటుందని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. మన దేశంలోని వివిధ ప్రసిద్ధ హోటళ్లనే తీసుకుంటే, మూడు లక్షల మందికి మించి పని చేస్తున్నారు. ఏటా వారిలో పది శాతం మందికి ప్రమోషన్ సహా ఏదో రకమైన ఎదుగుదల అదే హోటళ్లలో ఉంటుంది. కనీసం తొంభై వేల మంది ఇతర అవకాశాల కారణంగా ఉద్యోగాలు వదిలిపెట్టి వెళుతున్నారు. ఎక్కువ మంది ఐటి రంగంలోకి వెళుతుంటారు. హోటళ్లకు వచ్చే పెద్ద కస్టమర్లు అక్కడి వారి సేవలను గుర్తించి తీసుకెళుతుంటారు.

ఆరంభంలోనే పారిపోతుంటారు...!

ఈ కోర్సులో చేరిన విద్యార్థుల్లో కొంత మంది మొదటి ఏడాది పూర్తయ్యేసరికి తమవల్ల కాదని పారిపోతుంటారు. ముఖ్యంగా నలుగురితో కలవలేని వ్యక్తులు హోటల్ రంగంలో ఇమడలేరు. శాఖాహారులకు ఫ్రంట్ ఆఫీస్ ఓకే కానీ కిచెన్‌లో మాంసాహార వంటకాలు మాత్రం కష్టమే.

ఎంజాయ్ చేయగలగాలి

అందరూ సెలవు తీసుకుని ఎంజాయ్ చేస్తున్నప్పుడు వీరు పనిచేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న, జనవరి 1న, పర్వదినాల్లో అందరూ కుటుంబంతో గడుపుతుంటారు. వీరు మాత్రం హోటల్ సందర్శకుల సేవల్లో మునిగి తేలాల్సి ఉంటుంది. ఆ రోజు వీరికి చాలా బిజీ. కస్టమర్లతో, టూరిస్టుల ఆనందంలోనూ పాలుపంచుకోవడంలోనే సంతృప్తి చెందాలి. చేస్తున్న వృత్తిలోనే ఎంజాయ్ చేయాలి. ఎంత లేదనుకున్నా కాలేజీలో నేర్పేది ఇరవై శాతమే. ఆ ట్రైనింగ్‌తో ఈ రంగంలో ట్రైనీగా మంచి సంస్థలో చేరేందుకు అవకాశం ఉంటుంది. ఆ తరవాత ఎదుగుదల సంబంధిత వ్యక్తిని బట్టి ఉంటుంది. ఇతర రంగాలతో పోలిస్తే హోటల్ అండ్ హాస్పిటాలిటీ రంగంలో ఎదుగుదల ఎక్కువ.

ప్రోగ్రామ్‌లోని అంశాలు: బీఎస్సీ(హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్) ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఇందులో ఆరు సెమిస్టర్లు ఉంటాయి. ముందు చెప్పుకొన్నవి కోర్సు పరిభాషలో చెప్పాలంటే ఈ ప్రోగ్రామ్‌లో ఫుడ్ ప్రొడక్షన్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్, ఫ్రంట్ ఆఫీస్ ఆపరేషన్, హౌస్ కీపింగ్, హోటల్ అకౌంటెన్సీ, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫెసిలిటీ ప్లానింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్, టూరిజం మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలు బోధిస్తారు. ల్యాబ్ వర్క్‌లు కూడా ఉంటాయి.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంగ్లీష్ ఒక సబ్జెక్ట్‌గా ఏదేని గ్రూప్‌తో ఇంటర్/పన్నెండో తరగతి/తత్సమాన కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. 2024 సెప్టెంబరు 30 నాటికి సర్టిఫికెట్లు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

అడ్మిషన్ నోటిఫికేషన్

సీట్లు: దేశవ్యాప్తంగా మొత్తం 11995 సీట్లు ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో

- తిరుపతిలోని స్టేట్ గవర్నమెంట్ ఐహెచ్‌ఎంలో **60**
- హైదరాబాద్‌లోని సెంట్రల్ గవర్నమెంట్ ఐహెచ్‌ఎంలో **285**
- స్టేట్ గవర్నమెంట్ ఐహెచ్‌ఎం-డా.వైఎస్సార్ ఎన్ఐటీహెచ్‌ఎంలో **120**
- శ్రీశక్తి ఐహెచ్‌ఎం(ప్రైవేట్ కళాశాల)లో **120**
- మెదక్‌లోని స్టేట్ గవర్నమెంట్ ఐహెచ్‌ఎంలో **60**

ఎంట్రెన్స్ టెస్ట్

- న్యూమరికల్ ఎబిలిటీ అండ్ అనలిటికల్ ఆప్టిట్యూడ్ **30**
- రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్ **30**
- జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్ **30**
- ఇంగ్లీష్ లాంగ్వేజ్ **60**
- ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్ నుంచి **50**

మొత్తం 200

ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. ప్రశ్న పత్రాన్ని హిందీ, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ఇస్తారు. పరీక్ష సమయం మూడు గంటలు.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1,000; ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.700; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.450
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 31
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం
- **ఎన్‌సీహెచ్‌ఎం జేఈఈ తేదీ:** మే 11
- **వెబ్‌సైట్:** https://nchm.ntaonline.in/, https://exams.nta.ac.in/

లిటిల్స్



ఎవరు రాజు?

ఒక అడవిలో సింహం ఉండేది. తనే రాజుగా ప్రకటించుకుంది. ప్రతి రోజూ తన దగ్గరకే జింకలు, తోడేళ్లు, పందులు.. ఇలా రోజూ ఒకటి ఆహారంకోసం రావాలని ఆజ్ఞాపించింది. దీంతో జంతువులన్నీ నిరసించాయి. అయినా రాజుగారు ఆజ్ఞ కాబట్టి తప్పలేదు. కుందేలు లాంటి జంతువులు వెళ్లినపుడు సింహం కోప్పడేది. అడవిలోకి వేటకు వెళ్లి జంతువులను భయభ్రాంతులకు గురిచేసేది. దీంతో సింహంతో ఏదోటి మాట్లాడాలని అనుకున్నాయి జంతువులు.

ఆ రోజే ఆ అడవిలోకి మదపుటేనుగు వచ్చింది. ఈ అడవికి నేనే రాజును అన్నది. మిగతా జంతువులన్నీ ఆశ్చర్యపోయాయి. అసలే సింహం బాధకు చస్తోంటే.. ఇదో తలనొప్పి అనుకున్నాయి. విషయం ఏనుగుకు



నక్క చెప్పింది. 'అయినా ఈ అడవిలో ఆ సింహాన్ని కొట్టే పరక్రమం ఎవరికి ఉంది. ఊరికే పొడవు, ఎత్తు, బలం ఉంటే ఏం లాభం? బుర్ర ఉండొద్దా' అని ఉడికించింది ఏనుగును. దీంతో ఏనుగు ఇలా అంది.. 'ఈ అడవికి నేనే రాజును. ఎవరు వస్తారో చూస్తా' అన్నది. దీంతో జంతువులన్నీ ఏకమయ్యాయి. సింహం దగ్గరకు వెళ్లాయి. నేనే రాజు అంటూ రెండు ప్రగల్భాలు పలికాయి.

ఈ గొడవ కాస్త సద్దుమనగలేదు, దీంతో జంతువలకు ఇబ్బంది కలిగింది. నేనంటే నేను గొప్ప అనుకున్నాయి. ఇంతలో నక్క వచ్చి.. 'మీరు గొప్పవారు అని అనుకోవటం కాదు. అడవికి రాజు ఒకరే ఉండాలి' అన్నది. ఏనుగుతో 'నువ్వు జింకను పట్టుకుని రా' అన్నది. సింహంతో 'నువ్వు పెద్ద బండరాయిని తీసుకురా' అన్నది. అది కూడా సాయంత్రంలోపు చేయాలి అన్నది. రెండూ వేగంగా వెళ్లాయి. రెండూ వాటికి చెప్పిన పనులు చేయలేక వెనక్కి వచ్చాయి. నక్క వారితో ఇలా అన్నది.. 'మీరు ఎవరూ మీకు అప్పగించిన పనిని చేయలేకపోయారు. అంటే ఇద్దరూ కొట్లాడుకుని ఉపయోగం లేదు. జంతువులను సమానంగా చూడటం నేర్చుకోండి' అన్నది. ఆ తర్వాత ఏనుగు 'నేనే రాజు' అనలేదు. సింహం అలా రాజుగా ఉండిపోయింది.


శునకాలు ఎన్ని?



దారి కనుక్కోండి



10 తేడాలను గుర్తించండి



డైలీ సుడోకు - 256

	2		7	3				
3	4	7			2		6	
								7
4		8		5		2	3	
	6	5		1		7		8
1								
	7		4			5	1	9
				9	3		7	

సుడోకు - 255 సమాధానం

1	8	4	3	6	7	9	5	2
7	5	6	1	9	2	3	8	4
2	3	9	5	4	8	7	6	1
5	9	3	2	1	4	6	7	8
4	6	7	8	5	9	1	2	3
8	2	1	6	7	3	5	4	9
9	7	2	4	3	6	8	1	5
6	1	8	9	2	5	4	3	7
3	4	5	7	8	1	2	9	6

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.